వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 10, డిసెంబర్ 2025 16 పేజీలు





# అగ్గువ.. సగ్గువ

## పంచాయతీ ఎన్నికల్లో నకిలీ మద్యం..!?

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

ప్రతి ఎన్నికల్లో మద్యం, మాంసం పంపిణీ ఎన్నికల ఘట్టంలో ఓ భాగం అయిపోయింది. ప్రస్తుత పరిస్థితుల్లో మద్యం లేకుండా ఎన్నికలు జరుగవనే దుస్థితి నెలకొంది. అనేక ఏండ్లుగా ఎన్నికల సమయంలో మద్యం పంపిణీ చేయడం, తాగించడం సాంప్రదాయంగా వస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. వార్డు మెంబర్ నుండి మొదలుకొని పార్లమెంట్ మెంబర్ వరకు ఎన్నిక ఏదైనా సరే మద్యం తాగించాల్సిందే. అలాంటి స్థితికి ఓటర్లను అభ్యర్థులు దిగజారేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తొలి విడత పంచాయతీ ఎన్నికలు భూపాలపల్లి డివిజన్ పరిధిలోని గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాల్లోని 73 గ్రామ పంచాయతీల్లో రేపు ఎన్నికలు జరుగనున్నాయి. ఇదే అదునుగా చూసుకొని కొంతమంది నకిలీ మద్యందారులు కల్తీ మద్యంను తయారు చేసి అమ్మే పనిలో నిమఘ్నం అయినట్లు తెలుస్తోంది. అగ్గువ.. సగ్గువకు మద్యంను కొనుగోలు చేసి జనాల ప్రాణాలతో చెలగాటం ఆడేపనిలో ఉన్నట్లు సమాచారం.

మద్యం ధరలు వైన్ షాపులో అధికంగా ఉందని, తక్కువ ధరలకు వస్తున్నా నకిలీ మద్యంను కొనుగోలు చేయడానికి ఈ ఎన్నికల వాతావరణంలో వెనుకాడబోరు. పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నకిలీ మద్యందారులు విచ్చలవిడిగా మద్యంను తయారు

**బ్రాందీ, విస్కీ క్వాటర్, హాఫ్ బాటిల్‌లలో నేరుగా సరఫరా..**

**గ్రామీణ ఓటరన్నలూ తస్మాత్ జాగ్రత్త..**




2 లో..





2 లో..


### తొలి దశ పంచాయతీ పోలింగ్‌కు..

# సర్వం సిద్ధం

**-ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వర్తించాలి**

**-ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మొదటి దశలో 73జీపీలు, 559వార్డులకు ఎన్నికలు**

భూపాలపల్లి డివిజన్ పరిధిలోని గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాలలోని 73 గ్రామ పంచాయతీలు, 559 వార్డులకు పోలింగ్ విధులు నిర్వర్తించే 855

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి మూడో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ..ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిఓలకు మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు.




2 లో..


# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కాకూడదు

**- ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఎన్నికలను పారదర్శకంగా నిష్పాక్షికంగా నిర్వహించడంలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాల పాత్ర కీలకంగా ఉంటుందని జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావలి అమలు పైన ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టీ బృందాలు, తహసీల్దార్‌లతో మంగళవారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల అబ్జర్వర్ జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల అబ్జర్వర్ మాట్లాడుతూ పోలింగ్ సమయంలో నగదు, మద్యం తదితర వాటిని చూపెట్టి ఓటర్లను ప్రలోబాలకు గురి చేయకుండా పోలింగ్ అయిపోయే వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి సజావుగా అమలు కావాలంటే ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కాకుండా చూడాలని, లా అండ్ ఆర్డర్ సమస్యలు ఎక్కడ రావద్దని, ఈరోజు రేపు ఎక్కువ నిఘా పెట్టాలన్నారు.ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు తనిఖీలు ముమ్మరం

## అగ్గువ.. సగ్గువ...

**(మొదటి పేజీ తరువాయి..)**

చేపించినట్లు తెలుస్తోంది. ఇట్టి కల్తీ సరుకును వేరే ప్రాంతాల నుండి దిగుమతి చేసుకున్నారని, ఈ దందాకు కొంతమంది తోడైనట్లు సమాచారం. వారి కనుసన్నల్లోనే ఇలాంటి కల్తీ దందాలు కొనసాగడం గమనార్హం. ఈ దందాను పోక్సనీయకుండా ఆదితూడి అడుగులు వేసినా కానీ అవినీతి పనులు ఎప్పటికైనా బయటకు రాకుండా చూసుకోలేరేమో మరి. నకిలీ దందాలతో ఏకంగా కోట్లు సంపాదించాలన్న కేటుగాళ్ల భరతం పడుతారా లేదో తెలియాలి మరి. ఇప్పటికే నూతన మద్యం దుకాణాలు వెలసి సరుకును ఇబ్బడి ముబ్బడిగా సిండికేట్ అయి అమ్ముకుంటున్నారు. బెల్ట్ దుకాణాలకు అధికంగా అమ్ముకొని మద్యం ప్రియుల జేబులకు చిల్లు కొడుతున్నా కానీ అధికారుల పట్టింపు చర్యలు శూన్యంగానే మిగులుతున్నాయి.

జిల్లా వ్యాప్తంగా మద్యం వ్యాపారులు సిండికేట్ అయి మద్యం ప్రియుల జేబులు ఖాజేస్తున్నా కానీ ఆ శాఖ మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తోంది. ఓ వైపునా నకిలీ మద్యం.. మరో వైపునా సిండికేట్ వ్యాపారులా పుణ్యమని అధిక ధరలకు మద్యం విక్రయాలు వెరసి మద్యం ప్రియులు ఏదో ఒక సరుకు కొనుక్కోక తప్పడం లేదు. ఏది ఏమైనా కానీ జిల్లాలో నకిలీ మద్యం దందాకు అడ్డుకట్ట వేయకపోతే ఎంతో మంది మద్యం ప్రియులు అనారోగ్యాల భారినపడక తప్పకపోదేమో.

# కాంగ్రెస్ హా(వ్య)స్తం




**మారని నేతల తీరు**

**పంచాయతీ ఎన్నికల్లో వర్గపోరు**

**మరింత బహిర్గతం**

**పార్టీ నేతలపై పొదెం ఫైర్**

**ఎంఎల్ ఏ పిసిసి సభ్యుడు దుర్గా**

**ప్రసాద్ పై ఘాటైన వ్యాఖ్యలు**

**ఆ ఐదుగురిపై చర్యలు**

**అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా**

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**

**అటవిశాఖ అభివృద్ధి చైర్మన్**

**పొదెం వీరయ్య**

చర్ల, (ప్రభాతవార్త)

స్థానిక పంచాయతీ ఎన్నికల ప్రచారానికి చర్ల వచ్చిన మాజీ ఎంఎల్ ఏ అటవిశాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య పార్టీ నాయకులపై ఘాటైన వ్యాఖ్యలు చేసారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పత్రికా సమావేశంలో ఆయన ప్రసంగం తీరు పార్టీ నేతలను కార్యకర్తలను అయోమయానికి గురిచేసిందనే చెప్పాలి. ప్రచార పర్వానికి ఆఖరి రోజున పొదెంను తీసుకొని వచ్చి ప్రచారం చేయించి పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని పార్టీ అభ్యర్థుల ప్రచారానికి కాంగ్రెస్ లోని కొందరు నాయకులు పొదెం పిలిపించారని సమాచారం అయితే ప్రచారాని మరింత మైలేజ్ తీసుకురావాలని భావించిన వారికి ఆయన మాటలతీరుతో చేదు అనుభవం ఎదురై ఆ వ్యాఖ్యలతో కాంగ్రెస్ హా(వ్య)స్తం అయింది. మేజర్ పంచాయతీ అభ్యర్థి పూజారి సామ్రాజ్యాన్ని గెలిపించాలని అదేవిధంగా పార్టీ గీతదాటి పనిచేస్తున్న మురళి లంకరాజు ఇర్పా వసంత్ ముమ్మనేని అరవింద్ గుండేపూడి సతీష్ బ్రహ్మానందరెడ్డిలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాని పార్టీ అధిష్టానానికి సూచన చేస్తానని అన్నారు. ఎంఎల్ ఏ వర్గంగా చెప్పుకుంటున్న ఈ నాయకుల తీరుతో పార్టీకి తీరని నష్టం కలుగుతుందని అసలు ఎంఎల్ ఏనే సక్రమంగాలేడని విమర్శించారు. అంత వరకు బాగానే ఉందని బావించిన కేడర్ ఊహించని షాక్ తగిలింది. ఎన్నికల సమయంలో పార్టీకి అన్నితానై నడిపించాల్సిన సీనియర్ నాయకుడు పిసిసి సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ అభ్యర్థుల ఎంపిక విషయంలో సరైన నిర్ణయం తీసుకోలేని కారణంగానే ఇటువంటి సమస్యలు వచ్చాయని ఆయనే సరైన నిర్ణయం తీసుకుంటే సమస్య ఇంతదాక వచ్చేదికాదన్నారు. మేజర్ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో ఆయన అంటిముట్టనట్లు వ్యవహరిస్తున్నాడని ఇది సరైన పద్దతికాదని అన్నాడు. నాయకుడే సక్రమంగా లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఆయన మాటలకు పార్టీ నాయకులు కొందరు వంతపాడినట్లు మిన్నకుండా ఉండటంతో వారిలో అంతర్యం ఏమిటో అర్థంకాక కొందరు నాయకులు కార్యకర్తలు తలపట్టుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీలో అన్నీతానై వ్యవహరిస్తున్న దుర్గాప్రసాద్ పై పొదెం వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీలో మరోసారి వర్గ విభేదాలు బహిర్గతం అయినట్లైంది. పంచాయతీ పోరు ప్రచార పర్వానికి ముగింపు రోజు పొదెంను బరిలోదింపి అభ్యర్థి విజయానికి బాటలు వేయాలని భావించిన వారికి ఆయన మాటలతో మైలేజ్ రావడం అనేది పక్కన బెడితే పార్టీ ఇమేజ్ దెబ్బతిన్నదనే చెప్పాలి. ఓట్లు వేసేందుకు రోజున్నర గడువు ముందు జరిగిన ఈ తతంగం మొత్తం సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ వైఖరి బహిర్గతం కావడంతో పార్టీ నాయకులు అభిమానులను ఓటర్లను సైతం విస్మయానికి గురిచేసింది. పార్టీ కోసం ఎంతో శ్రమించా.. నల్లపు దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో ఎంతో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్నానని అధికారంలో ఉన్న అధికారంలో లేకపోయిన ఏనాడు వెనకడుగు వేయలేదని కార్యకర్తలకు వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసినందు వలనే పార్టీ తనను గుర్తించి పిసిసి సభ్యుడిగా పదవి కట్టబెట్టిందని ఏనాడు ప్రలోభాలకు లొంగలేదని పార్టీ నియమనిభంధనలకు కట్టుబడి ఉన్న నాపై తప్పుడు ఆరోపనలు వెయ్యడం సరైన పద్దతి కాదని పిసిసి సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ అన్నారు. పార్టీ కార్యాలయంలో తనపై పొదెం వీరయ్య చేసిన వ్యాఖ్యలకు మాజీ ఎంపిటిసి సభ్యుడు పిల్లి బాస్కర్ అద్యుతగలగా అతనిపై దురుసుగా కొందరు నాయకులు ప్రవర్తించారని తన దృష్టికి వచ్చిందని వారిని సున్నితంగా మందలించారు. పార్టీ కోసం ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నానో తనకే తెలుసు అని తనపై నిందలు మోపడం సరైన పద్దతికాదన్నారు.

# ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలి

**: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ మండలం ఎన్నికలలో సర్పంచ్‌గా నామినేషన్ వేసిన అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రామ్ లీలా ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు చేస్తామన్నారు.. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు.

## తొలి దశ పంచాయతీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రిసైడింగ్ అధికారులు, 1084 మంది ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కాకూడదు

**(మొదటి పేజీ తరువాయి..)**



చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. ప్రచార సమయం అయిపోగానే ఎక్కడ మీటింగ్‌లు జరగకుండా చూడాలన్నారు. ఎంసీసీ ఆంక్షల మీద గ్రామపంచాయతీలలో టామ్ టామ్ వేయించాలన్నారు. ఉపసర్పంచ్ ఎన్నిక అయిపోయేంత వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పక్కాగా పాటించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమణ సంబంధిత ఫిర్యాదులు, బెదిరింపులు, మద్యం పంపిణీ సంఘ విద్రోహ చర్యలు, పరిమితిని మించి ధనాన్ని వ్యయం చేయడం తదితర అంశాలను ఈ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిశితంగా పరిశీలించాలన్నారు. ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తున్నట్లు సమాచారం అందగానే వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రివ్యూలో ఏసీపీ పందరి చేతన్, ఎంసీసీ నోడల్ ఆఫీసర్ విక్రమ్, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం రఘునాథపల్లి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్, జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్, డీసీపీ పరిశీలించారు. పోలింగ్‌స్టేషన్‌లలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు తెలియజేశారు.

## ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సత్య శారద**

గీసుగొండ డిసెంబర్ 9 ప్రభాతవార్త



ప్రజాస్వామ్య విధానంలో ఎంతో ప్రాధాన్యత గల ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమైందని పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలోరెండవ విడత పోలింగ్ లో భాగంగా గీసుకొండ జడ్పీహెచ్ఎస్ లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు మంగళవారం రోజున నిర్వహించే శిక్షణ తరగతులను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలక పాత్రను పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎలక్షన్ నిబంధనలు తూచా, తప్పకుండా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. సమయపాలనను పాటిస్తూ సకాలములో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు మార్గదర్శకాలను అధికారులు తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీవో శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదానం

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :*

"రక్తదానం తో ప్రాణదానం" అని కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ అన్నారు. విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల ప్రాంగణంలో మంగళవారం కాకతీయ యూనివర్సిటీ లా కాలేజీలో రక్తదాన శిబిరం ప్రిన్సిపల్ ఎన్ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 45 మంది న్యాయ విద్యార్థి విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. స్థానిక వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి



చెందిన బృందం విద్యార్థుల నుంచి రక్తం సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసంనారాయణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ యూనివర్సిటీ పరిధిలో ఎన్ఎస్ఎస్ పలు సేవకార్యక్రమాలు నిర్వహిస్తుందని, స్థానిక స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వివిధ కార్యక్రమాల్లో కేయు ఎన్ఎస్ఎస్ తన కార్యక్రమాలు విస్తరింప చేసిందని, న్యాయ కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని తమ సేవభావాన్ని ప్రదర్శించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు సేకరించిన రక్తాన్ని సమాజంలోని తల సేమియా, రోడ్డు ప్రమాదాలు గాయపడ్డ పేషెంట్లకు అందరు చేసే విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. మొదట న్యాయ విభాగ ప్రొఫెసర్ శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుదర్శన్ రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యాపకులు చల్లా శ్రీనివాస్, సుజాత, న్యాయ విద్యార్థి విద్యార్థులు ఉత్సాహంగా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమాన్ని లాకలాశాల యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై ప్రభాకర్ సమన్వయం చేయగా, రక్తదానం చేసిన ప్రతీదాత కు జ్యూస్‌తో పాటు ప్రశంస పత్రం అందచేశారు. కార్యక్రమ ముగింపులో కళాశాలకు ప్రిన్సిపాలకు ప్రత్యేక ప్రశంసపత్రం రెడ్ క్రాస్ ప్రతినిధులు అందచేశారు.

## వాలీబాల్ జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :*

కాకినాడ, జే.ఎన్.టి.యు.లో ఈనెల 10నుంచి 14మధ్య జరుగు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ (పురుషుల) టోర్నమెంట్‌కు



విశ్వవిద్యాలయ టీంను ఎంపిక చేసినట్లు, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ప్రకటించారు, వీరిలో ఎం.లక్ష్మణ స్వామి, జే. సాయి కిరణ్, కే.సాయికుమార్, ఆర్.వెంకటేశ్వర్ రావు, కే.ఉదయ కిరణ్, బి.శివకుమార్, జి.వసంతరావు, ఎ.సంజీవ్ కుమార్, టి.రామచరణ్ అంజి, ఐ.భీమ్ రావు, పి.ఆదినారాయణ, పి.ప్రమోద్, బి.రోషణ్, టి.జశ్వంత్ ఉనట్టు, వీరికి బొల్లికుంట వాగ్దేవి కాలేజీ వ్యాయమ అధ్యాపకులు వి.రామాంజనేయులు కోచ్ కం మేనేజర్ గా వ్యవహరిస్తారని ఆచార్య వై. వెంకయ్య వెల్లడించారు.

## పకడ్బందీ ఏర్పాట్లతో పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహిద్దాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

*హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 9..*

పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పంచాయితీ ఏన్నికలను సజావుగా నిర్వహించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో మంగళవారం వీడియో సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగే పోలీస్ స్టేషన్ అధికారులతో ముచ్చటిస్తూ ఎన్నికలు ముందు,ఎన్నికల రోజు, ఓట్ల లెక్కింపు సమయంలో స్టేషన్ అధికారులు తీసుకుంటున్న బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ స్టేషన్




అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల రోజు, ఎన్నికలు అనంతరం నిర్వహించే బడే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తూ బందోబస్తూ ఏర్పాట్లు, అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది నియామకం, బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన బందొబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేసారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సి వుంటుందని. ప్రధానంగా ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలని, పోలీంగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలు కేవలం ఒక్కటే మార్గం వుండాల చూసుకోవాలని, ఏ్కదెన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో అదనపు పోలీసులను రప్పించుకోవాలని. పొలింగ్ సమయంలో ముగిసిన వెంటనే పోలింగ్ కేంద్రంలోని ఎవరిని అనుమతించకుండా, అప్పటి వరకు వున్న ఓటర్లను మాత్రమే ఓటేంసేందుకు అనుమతించాలని, పోలింగ్ పరసరాల్లో ప్రచారం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు మరింత అప్రమత్తం వుండాలని, ఓట్ల లెక్కింపు పూర్తయి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నిక అయ్యే వరకు పోలీస్ బందోబస్తు నిర్వహించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, కవిత, రాజమహేంద్ర నాయక్‌తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలుపాల్గోన్నారు.

## పోలీస్ అధికారి ఉపాధ్యాయుడిగా

*కాజీపేట్ డిసెంబర్9(ప్రభాతవార్త)*

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నందు స్థానిక మడికొండ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, పెగడ.రాజ్ కుమార్ పదవ తరగతి చదువుచున్న పిల్లలను కలుసుకుని వారితో మాట్లాడుతూ వారికి సోషల్ సబ్జెక్టు నందలి ఆహార భద్రత అను పాఠ్యంశమును,బోధించారు.పోలీసు అధికారి సమాజంలో అవగాహన కల్పించే పాత్రను పోషిస్తారు,ఇది ఉపాధ్యాయుడి పాత్రకు దగ్గరగా ఉంటుంది. అయితే, అధికారికంగా రెండు వృత్తులను ఒకేసారికొనసాగించడం అనేది వ్యక్తిగత పరిస్థితులు,ప్రభుత్వ నిబంధనలపై ఆధారపడి ఉంటుంది.ఆహార భద్రత అంటేప్రజలందరికీ, ఎల్లప్పుప్పుడు, ఆరోగ్యకరమైన,చురుకైన జీవితానికి,అవసరమైనంత, సురక్షితమైన,పోషకమైన ఆహారం భౌతికంగా,ఆర్థికంగా,అందుబాటులో ఉండటం.ఇది ఆహార లభ్యత (అందుబాటు),అందుబాటులోకి తెచ్చుకోగల సామర్థం,ఆహార నాణ్యత/భద్రత అనే ముఖ్యమైన అంశాలను కలిగి ఉంటుంది, దీనివల్ల ఆహార కల్తీ, వ్యాధులు రాకుండా,నివారిం చబడతాయి.అన్నారు.మంగళవారం రోజు విధి నిర్వహణలో ఉంటూ పిల్లలతో కలిసి తరగతి గదిలోపాఠ్యంశమును బోధించారు.పిల్లలు కూడా సంతోషంగా శ్రద్ధగా పాఠాలు విన్నారు.






## ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు పూర్తి

*కాజీపేట్ డిసెంబర్9(ప్రభాతవార్త)*

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచినందుకు కాజీపేట కాంగ్రెస్ నాయకులు,ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు.ప్రజల గుండెల్లో నిలిచిన నాయకురాలు,తెలంగాణ ఇచ్చిన,సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా,అభిమాన నాయకుడు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి రెండు సంవత్సరాలు ఎమ్మెల్యేగా దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధిలో ముందంజలో ఉన్నందుకు, 47వ డివిజన్ రాణి రుద్రమ కమిటీగౌరవఅధ్యక్షులు,పసునూరి.మనోహర్ ఆధ్వర్యంలో రుద్రమ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు,బాదావత్.రాము,కొమరవెల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు,కాజీపేట మండల పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, గబ్బెట. ఎల్లేష్,కాంగ్రెస్ నాయకులు,ఎడబోయిన. ప్రభాకర్ ,కేశబోయిన. రమేష్ కుమార్,ఎర్ర.శ్రీనివాసరావు, పొడిశెట్టి.జార్జి,పొలిమేర. గోపి, తదితరులు,ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి వెంకటేశ్వర కళ్యాణం దేవుని ఫోటోను అందజేసిఅభినందించారు.



## ప్రజలు సర్పంచ్ గా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాచర్ల జ్యోతి ఏలియా

*ధర్మసాగర్ డిసెంబర్ 9(ప్రభాతవార్త):*

ప్రజలు ఆశీర్వదించి ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా ఓటు వేసి నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాచర్ల జ్యోతి ఏలియా అన్నారు. మంగళవారం ప్రచారంలో భాగంగాఆమె మాట్లాడుతూ ధర్మసాగర్ గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయని డ్రైనేజీ సిసి రోడ్డు పారిశుద్ధ్య వీధి దీపాలు సమస్యలు తీరుస్తామని వృద్ధాప్య వికలాంగుల పింఛన్లు వచ్చేల సాయశక్తుల కృషి చేస్తామని ఇంకా మూడు సంవత్సరాల ప్రభుత్వం అధికారంలో ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంపీ కడియం కావ్య సహాయ సహకారాలతో అభివృద్ధి చేసి చూపిస్తామని గ్రామంలోని నిరుపేదలకు కిరాయి ఇళ్లలో ఉండే వాళ్లకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని విద్యార్థుల చదువులకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని గతంలో ఉపసర్పంచిగా పనిచేసినప్పుడు గ్రామంలో ముఖ్యంగా కాలువల సిసి రోడ్ల త్రాగునీటి సమస్యలు తీర్చామని గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థిగా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రాల నేపంతో వ్యక్తి హత్య

–నలుగురు అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు...

–వివరాలు వెల్లడించిన మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు



**మహదేవపూర్ (పలిమెల), డిసెంబర్ 9, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని పంకెన గ్రామంలో మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో ఓ వ్యక్తిని హత్య చేసిన సంఘటనలో పోలీసులు నలుగురుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మహదేవపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు పలిమెల ఎస్సై జె.రమేష్‌తో కలిసి సమావేశం నిర్వహించి ఇందుకు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. తమ తల్లికి మంత్రాలు చేస్తూ తరచూ అనారోగ్యపాలు కావడానికి కారణమౌతున్నాడని పంకెన గ్రామానికి చెందిన సోదారి బక్కయ్య(45) అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన చిలుముల రాజయ్య, చిలుముల సంతోష్‌లతో పాటు తమ బంధువులైన పాగే శ్రీనివాస్, పాగే రామయ్యలు కలిసి గత నెల 25న రాత్రి నడుచుకుంటూ తన ఇంటి వైపు వెళ్తున్న సోదారి బక్కయ్యపై నలుగురు వ్యక్తులు విచక్షణారహితంగా దాడిచేయడంతో చికిత్స పొందుతూ 7వ తేదీ ఆదివారం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో మృతి చెందినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితులందరినీ అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసినట్లు అంగీకరించారని తెలిపారు. నిందితులను రిమాండ్ నిమిత్తం భూపాలపల్లి కోర్టులో హాజరు పరిచి కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో వారితో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.




# స్థానిక ఎన్నికల దృష్ట్యా సూచనలు చేసిన ఎన్నికల అబ్జర్వర్

మహదేవపూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త



స్థానిక ఎన్నికలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీలకు ఫణీంద్ర రెడ్డి కన్నెపల్లి చెక్‌పోస్టు, మెట్‌పల్లి గ్రామ పంచాయతీలోని పోలీంగ్ కేంద్రంను మంగళవారం పరిశీలించి తగు సూచనలు చేశారు. వారివెంట మహదేవపూర్ ఎంపీడీఓ రవీంద్ర నాథ్, కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బాసర వేదికగా ఘనంగా స్పిక్ మాకే రాష్ట్ర సదస్సు

–భారతీయ శాస్త్రీయ కళలపై విద్యార్థులకు అద్భుత అవగాహన

–అద్భుతమైన ప్రతిభను చాటుకున్న వివేకానంద విద్యార్థులు

–రాష్ట్ర సదస్సుకు ఎంపికైన వివేకానంద 10మంది విద్యార్థులు

–అభినందించిన కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వలుస వందన





**కాటారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త** బాసరలో స్పిక్ మాకే 4వ తెలంగాణ రాష్ట్ర సదస్సు - 2025 ఘనంగా ప్రారంభించినట్లు తెలిపారు. భారతీయ శాస్త్రీయ కళల ఆభివృద్ధికి అంకితమైన స్పిక్‌మాకే సంస్థ ఆధ్వర్యంలో 2025 డిసెంబర్ 2 నుండి 5 వరకు బాసరలో జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర సదస్సులో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంతో వైభవంగా జరిగింది. రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల నుండి వందలాది మంది విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్యం, కళారూపాలు, యోగాకు అద్భుత వేదికగా నిలిచాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉదయం యోగా శిబిరాలు, ప్రముఖ కళాకారుల తరగతులు, ఇంటరాక్టివ్ సెషన్లు, సంగీత–నృత్య ప్రదర్శనలు వంటి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయన్నారు. పాల్గొనే విద్యార్థులకు శాస్త్రీయ కళల పట్ల అవగాహన పెంచడంతో పాటు, వారిలో సృజనాత్మకతను వెలికితీయడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.కాగా కాటారం మండలకేంద్రంలోని వివేకానంద హైస్కూల్ నుండి 10 మంది విద్యార్థులు ఈయొక్క రాష్ట్ర సదస్సుకు ఎంపిక కావడం విశేషం. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వలుస వందనలు అభినందించారు. వీరిలో కొంతమంది కార్నాటిక్ వోకల్, మరికొంత మంది హిందుస్థానీ వోకల్ విభాగాల్లో తమ ప్రతిభను చాటగా, మరి కొంత మంది విద్యార్థులు తెలంగాణకు ప్రత్యేకమైన నిర్మల్ పెయింటింగ్ వర్క్‌షాప్‌లో పాల్గొని తమ కళా నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలకు గురువులూ, కళాకారులూ ప్రత్యేక ప్రశంసలు అందించారు. భారతీయ కళా సంపదను యువతకు చేరవేయడంలో స్పిక్ మాకే వేదిక అద్భుత పాత్ర పోషిస్తోందని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఇది ఎంతో దోహదం చేస్తుందని వివేకానంద పాఠశాల అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. నాలుగు రోజుల పాటు సాగిన ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు చిరస్మరణీయమైన అనుభూతులను అందించిందని తెలిపారు.

# బీఆర్ఎస్ కాటారం సర్పంచ్ అభ్యర్థిగా పంతకాని సడవలి..

–పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

–బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్



**కాటారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త** బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు కాటారం బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పంతకాని సడవలిని ఎంపిక చేసినట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, బీఆర్ఎస్ యువ నాయకుడు జక్కు రాకేష్‌లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు క్రమశిక్షణతో పంతకాని సడవలి గెలుపు కోసం కృషి చేయాలని వారు కోరారు. పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని, కావున కార్యకర్తలు, నాయకులు అధిష్టానం ఆదేశాలను తూచా..తప్పకుండా పాటించాలని కోరారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి..

–పలిమెల ఎస్సై జంగిలి రమేష్



**మహదేవపూర్(పలిమెల), డిసెంబర్ 9, ప్రభాతవార్త** స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని మండలంలో రెండవ విడత ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోటీ చేయు అభ్యర్థులు, ప్రజలు అందరూ శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని, పోలీసులకు సహకరించాలని పలిమెల ఎస్సై జంగిలి రమేష్ తెలిపారు. మంగళవారం పలిమెల గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపీడీఓ పవన్ అధ్యక్షతన జరిగిన వార్డు, సర్పంచ్ పదవులకు పోటీపడే అభ్యర్థులకు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై రమేష్ మాట్లాడారు. ఈసందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయవద్దని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఖచ్చితంగా పాటించాలని, ఎటువంటి గొడవలు పెట్టుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు పోలీసులకు, అధికారులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

# స్వామి వారిని దర్శించుకున్న ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి

మహదేవపూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో శ్రీ కాళేశ్వర–ముక్తీశ్వర స్వామి వారిని స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీలకు ఫణీంద్ర మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా అర్చక స్వాములు వారికి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి అభిషేకం, శుభానంద దేవి అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి ఆశీర్వచనం చేయడంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మహదేవపూర్ ఎంపీడీఓ రవీంద్ర నాథ్, కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి, ఆలయ సీనీయర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏండ్ల రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ..

–కాటారం సర్పంచ్ అభ్యర్థి జాడి మహేశ్వరి–రమేష్

–కాటారంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కాటారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త** సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కాటారం సర్పంచ్ అభ్యర్థి జాడి మహేశ్వరీ–రమేష్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచుకుని తీపి పంపకాలు చేసుకున్నారు. కాటారం సర్పంచ్ అభ్యర్థి జాడి మహేశ్వరీ వారు మాట్లాడుతూ..60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్వదినం, రాష్ట్రమిచ్చిన సోనియమ్మ జన్మ దినం అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన పంబాఆరాట్ మహోత్సవం



**-మహా అన్నదానదాతగా మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులు**

**-వేలాదిమంది హాజరైన మలాదారులు భక్తులు**

**-అయ్యప్ప శరణుఘోషతో మారు మోగిన నర్సంపేట పరిసర ప్రాంతం**

నర్సంపేట, డిసెంబర్, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలోని మణికంఠుడు,శ్రీ ధర్మశాస్త అయ్యప్పకు చేసిన పంబాఆరాట్,జలక్రీడ వేడుకలు



అంబరాన్నంటాయి. కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో నిర్వహించే విధంగా అయ్యప్పస్వామికి జలక్రీడలను ఆడించారు.అనంతరం అష్టాభిషేకాలు కన్నుల పండుగగా జరిగాయి. అష్టాభిషేకాలైనా నీరు,తేనె,నెయ్యి, పంచదార, పంచామృతం,జీడిపప్పు ,బాదం, పిస్తా, పాలు, పెరుగు ,విభూది,కుంకుమ,పసుపు చందనం లతోపాటు 24 రకాల అభిషేకాలను వేద పండితులు తాంత్రికవేత్త, శబరిమలై దేవాలయ మేల్ శాంతి శ్రీమాన్ బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి, హైదరాబాద్ శ్రీ మహాశాస్తా సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ రాజు గౌడ్,రామకృష్ణ శర్మ,నర్సంపేట దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సిల్వర్ జూబ్లీ 25 వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా మంగళవారం మాధన్నపేట సరస్సులో నిర్వహించిన పంబాఆరాట్ మహోత్సవాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు దాతలుగా అంగరంగ వైభవంగా జరిపించారు.

శ్రీధర్మ శాస్తా అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగరకొండ మాధవ శంకర్ గుప్తా అధ్వర్యంలో ట్రస్ట్ ఈ అధ్యక్షుడు సైపా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తాల అధ్యక్షతన కమిటీ సభ్యుల నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర మాజీ సివిల్ సప్లై చైర్మన్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నరంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి,కుమారుడు నిధర్శన్ రెడ్డి,కూతురు, ఆ పార్టీ నాయకులతో కలిసి దేవాలయంలో అర్చకులు దేవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు చేయించి ఆశీర్వదించారు.అనంతరం గర్భగుడిలోని అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహాన్ని పంబ ఆరాట్ దాత బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులు పల్లకిలో మోస్తూ అలంకరించిన స్వామివారి ప్రత్యేక రథంలో ప్రతిష్టించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అయ్యప్పస్వామి రథాన్ని ఊరేగింపుగా నడుపుతూ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలదారులు,భక్తుల నృత్యాలు,మహిళల కోలాటాలు, డీజే చప్పుళ్ళు ఎంతగానో ఆనందింపజేశాయి.కేరళ



సాంప్రదాయ డప్పు వాయిద్యాలు,మహిషి రాక్షసితో పాటు వివిధ వేషధారణతో చేసిన నృత్యాలు,సన్నివేశాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మాదన్నపేట చెరువులో నిర్వహించిన పంబాఆరాట్ ఉత్సవం వేడుక కన్నుల పండుగగా కొనసాగింది.

కాగా దేవాలయం నుండి పట్టణ పురవీదుల నుండి మాదన్నపేట చెరువు వరకు సాగిన ఊరేగింపులో ప్రజలు, మహిళలు మంగళహారతులతో నీరాజనాలతో స్వామివారికి స్వాగతం పలికారు. ఊరేగింపు జరుగుతున్న తరుణంలో గరుడపక్షి అయ్యప్ప స్వామి రూపంలో దర్శనం ఇవ్వడంతో భక్తులు అయ్యప్ప నామస్మరణతో తిలకించారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 10 వేల మంది భక్తులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీక్షా సన్మార్గంలో నడిపిస్తోందని, దీక్ష నియమ నియమాలు ఉన్నతమైనవని అన్నారు.నియోజకవర్గ ప్రజలు అభివృద్దే ముఖ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవ వస్థ అభివృద్ధి చెందేలా ప్రాజెక్టుల నిర్మాణం కేసీఆర్ ప్రభుత్వంలో పూర్తయ్యాయని పాకాల, రంగాయాచెరువు ప్రాజెక్టులతో నర్సంపేట ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని ఆయన పేర్కొన్నారు.తన అయంలో ఈ ప్రాజెక్టు ద్వారా తీసుకొచ్చిన గోదావరి జలాలతో అయ్యప్ప స్వామి జల క్రీడలు పంబ ఆరాట్ జరగడం ఆనందదాయకమని తెలిపారు. ఈ నేపథ్యంలో మాదన్నపేట చెరువు ఆధ్యాత్మిక ప్రాంతంగా మారిందని చెరువుకట్టపైన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు జరుగుతున్నాయని పెద్ది తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర, నర్సంపేట నియోజకవర్గం ప్రజలు అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామికి పొంబారట్టు వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఎలాంటి ఆటంకాలు లేకుండా 23 వ సారి పంబారాట్టు దాత,మహా అన్నదాన దాతగా అవకాశం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.గతంలో నేను మొదటిసారి పంబఆటాట్ మహోత్సవంలో పాల్గొన్న క్రమంలో అయ్యప్పస్వామికి గోదావరి జలాలతో. అభిషేకాలు నిర్వహిస్తానని మాట ఇచ్చిన ప్రకారంగానే గత నాలుగు సంవత్సరాలుగా గోదారి జలాలతో అయ్యప్ప స్వామికి జల క్రీడల కార్యక్రమాలు



అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని బిఆర్ఎస్ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివరించారు.25వ పంబఆరాట్ సిల్వర్ జూబ్లీ మహోత్సవాన్ని నా చేతులమీదుగా జరుగడం అదృష్టమని పేర్కొంటూ నా జీవితం ఉన్నంతవరకు అయ్యప్పస్వామి పంబ అరాట్టు మహోత్సవాన్ని నిర్వహిస్తానని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు.నర్సంపేట అయ్యప్ప దేవాలయ పంబారాట్ మహోత్సవం తెలంగాణ రాష్ట్రంలో తలమానికంగా మారిందని ఈ సందర్భంగా తెలియజేశారు. శబరిమలై అయ్యప్ప దేవాలయం మేల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి నిర్వహించిన తాంత్రిక పూజలు దేవాలయ సిల్వర్ జూబ్లీ మహోత్సవ పంబాఆరాట్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏసిపి రవీందర్ రెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, నాయకులు నాగిశెట్టి పద్మ ప్రసాద్,దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమోళి,మండల శ్రీనివాస్,సుంకరి సంతోష్ రెడ్డి,సీఐలు సాయి రమణ,శ్రీనివాస్ ఎస్సైలు అరుణ్ రాజు,రవి కుమార్,రఘుపతి,రణధీర్, ఆలయ ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు,పబ్బా రమేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు బొద్దుల దివాకర్,వజినపెల్లి శ్రీనివాస్,సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ,ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,బాల్నే సర్వేశం,చింతల నిరంజన్,బాబూరావు, భూపతి లక్ష్మీనారాయణలు,ఆకుల ప్రభాకర్,దొడ్డ వేణు,మల్లాల రాజు,ప్రవీణ్,సింగిరికొండ వేణుగోపాల్, రావుల సతీష్,పిన్నం రామనాథం,ఇరుకుల వీరలింగం, శ్రీరాముల కార్తీక్,భీరం నాగిరెడ్డి,గురుస్వాములు సంజీవరావు, బొట్ల నాగరాజు,యాదగిరి,అనిల్ మహేంద్ర,రాయసాబ్,అంకూస్ గౌడ్,పుల్లూరి కపిల్ స్వామి గౌడ్,ఆలయ సిబ్బంది దేశి రాము,పోలీస్ శాఖ అధికారులలతో పాటు ప్రజా ప్రతినిధులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలను తప్పనిసరి పాటించాలి

నల్లబెల్లి,డిసెంబర్ 9,ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన నియమాల్ని తూచా తప్పకుండా పాటించాలని స్థానిక తాసిల్దార్ ముప్పుకృష్ణ సూచించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒక్కరోజు స్థానిక ఎన్నికలకు సంబంధించిన శిక్షణ శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఎన్నికలకు సంఘం సూచించిన విధంగా ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. అనంతరం బాలెట్ బాక్స్ ఓపెన్, క్లోజ్ అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఓటర్లకు ఏ విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అంశంపై అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.స్థానిక ఎన్నికల్లో ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో శుభనివాస్,మండల విద్యాధికారి అనురాధ, మాస్టర్ ట్రైనర్స్ సతీష్ కుమార్ బాలాజీ రావు పరమేశ్వర్ తోపాటు 29 మంది ఆర్వోలు, 252 మంది పిఒలు రెవెన్యూ పంచాయతీ రాజ్ ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్ల పరిశీలన

దుమ్ముగూడెం .ప్రభాతవార్త

వచ్చే గోదావరి పుష్కరాల్లో భక్తులు గోదావరి పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా కొత్తగా పుష్కర్ ఘాట్ల నిర్మాణాలు చేపట్టేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు హైదరాబాదుకు చెందిన ఈ వై కన్స లైంట్ బృందం మంగళవారం దు మ్ము గూ డెం మండలంలోని గోదావరి నది పరివాహక ప్రాంతాలను పరిశీలించింది మండల పరిధిలోని పర్ణశాల దుమ్ముగూడెం సున్నం బట్టి తదితర గ్రామాల వద్ద గోదావరి ప్రాంతాలను పరిశీలించారు తొలుత పర్ణశాలను సందర్శించి పర్ణశాలలో గతంలో నిర్మించిన పుష్కర ఘాట్లను పరిశీలించారు ప్రస్తుతం అక్కడ ఉన్న పరిస్థితులను అంచనా వేశారు సీతమ్మ సాగర్ నిర్మాణం పూర్తయితే గతంలో ఉన్న పుష్కర ఘాట్లు పూర్తిగా నీటిలో మునిగిపోయే అవకాశాలు ఉన్నాయి అక్కడ గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన తరువాత శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు సీతమ్మ సాగర్ నిర్మించే ప్రదేశం సున్నం బట్టి గ్రామాన్ని సందర్శించారు దుమ్ముగూడెం గ్రామం సందర్శించారు.

# జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం



దుగ్గొండి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ కు చెందిన యాదగిరి సహస్ర ఇటీవల జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి సహస్రను శాలువాతో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల నాలుగున న్యూఢిల్లీలో జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రమశిక్షణతో ఆటలు ఆడితే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఆటలతో శారీరకదారుఢ్యం పెంపొందుతుందని, క్రీడలతో మానసిక ఉల్లాసం వస్తుంది, భవిష్యత్తులో మంచి మార్గాలను చూపిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, సంధ్యారాణి, మహేష్, జుమ్మిలాల్, ఎస్ కే అహ్మద్, కిరణ్ కుమార్, పుష్పలత, యాదగిరి, సుధాకర్, ఈ డి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## మొదటి విడత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి మొదటి దశ ఎన్నికలు నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పి, సాధారణ, వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా, మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీల్లో సర్పంచు లకు, 27,628 వార్డులకు ఎన్నికలు జరగ నున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 37562 పోలింగ్ కేంద్రాలనుఏర్పాటు చేసినట్లు, 56,19,430 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి 12,960 మంది, వార్డులకు 65,455 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల కమిషనర్ తెలిపారు. ఓటరు స్లిప్పు కేవలం సమాచారం కోసమే, దీనిని గుర్తింపు పత్రంగా పరిగణించరని, ఓటు వేయడానికి ఓటరు జాబితాలో పేరు ఉండటం తప్పనిసరి అన్నారు. ఓటర్లు తమ గుర్తింపు కోసం




ఓటరు ఐడి లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించిన ఈ క్రింది 18 ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదో ఒక దానిని చూపించవచ్చని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్ (ఫోటోతో), రేషన్ కార్డు (ఫోటోతో), పట్టాదారు పాస్‌బుక్, ఉపాధి హామీ జాబ్ కార్డు, దివ్యాంగుల ధృవీకరణ పత్రం (ఫోటోతో), పెన్షన్ పత్రాలు, మొదలగునవి చూపించి, ఓటు వేయవచ్చని అన్నారు. పోలింగ్ ప్రారంభానికి ఒక గంట ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించ బడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించ బడవని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధించ బడినట్లు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి మద్యం అమ్మకాలు, పంపిణీ పై నిషేధం అమలులో ఉంటుందన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే, పోలింగ్ కేంద్రాలలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభ మవుతుందని, ఫలితాల ప్రకటన అనంతరం వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించ బడు తుందని తెలిపారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతా వరణం లో వినియోగించు కోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వంటి గంట వరకు పోలింగ్, 2 గంటల తర్వాత తదుపరి వెంటనే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఎన్నికల కమిషనర్ సూచించారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ.. మొదటి దశలో జరుగనున్న 3 మండలాల్లో ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... మొదటి విడత ఎన్నికలు జరుగనున్న 3 మండలాలకు మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ చేసినట్లు తెలిపారు. శాంతి యుత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ వీడియో సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, డి పి ఓ శ్రీధర్, పాల్గొన్నారు.

# గ్రామస్థాయి ఎన్నికలు అత్యంత కీలకం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎటువంటి లోపాలు కనిపించిన వెంటనే సరిదిద్దుకొని పని చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం గోవిందరావు పేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక సంస్థల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి పరిశీలించారు. అనంతరం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక సంస్థల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్ని కల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ బాక్సు లు, పోలింగ్ ఏర్పాట్లపై అధికారులతో



వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో గ్రామస్థాయి ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు డిస్ట్రి బ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు క్రమబద్ధంగా పద్దతుల్లో ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ ఆలస్యం లేకుండా నిర్వహించా లని, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, స్వీకరించే ప్రక్రియలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలన్నారు. రిసీవింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సు లు స్వీకరణ సమయంలో ఏవైనా గందరగోళాలు ఏర్పడ కుండా, పటిష్ట నియంత్రణ చర్యలు తప్పనిసరి అని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిరంతరం ఉండాలని, ప్రవేశ, నిష్కరణ ద్వారాల వద్ద క్యూలైన్ వ్యవస్థను అమలు చేయాలని, సీసీ కెమెరాల ద్వారా కార్యకలాపాలు నిరంతరం పర్యవే క్షించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. సమన్వయం, శీఘ్ర స్పందన, పారదర్శకత ఇవే ఎన్నికలకు విజయవంతమైన మూలాధారాలని స్పష్టం గా తెలిపారు. అదేవిధంగా తాగునీరు, విశ్రాంతి గదులు, పారిశుద్ధ్య వసతులు వైద్య సౌకర్యాలు ర్యాంపులు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్య క్రమాల్లో తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్షయ మధుమేహగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**వెంకటాపురం ప్రభాత వార్త,**

మంగళవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏదిరా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ ఆదేశాల మేరకు ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో క్షయ అనుమా నితులను, మధుమేహం ఉన్న వారిని వెంకటాపురం తీసుకొని వచ్చి వైద్యాధికారి సూర్య తేజ ఆధ్వర్యంలో క్షయ నిర్ధారణ పరీక్షలు, టీ హబుకు రక్తపూత సేకరణ తీసుకోవడం జరిగింది. సబ్ సెంటర్ వారిని గుర్తించి 58 మందికి క్షయ వ్యాధి నిర్మూలన కొరకు నిర్ధారణ పరీక్షలు నిర్వర్తించడం జరిగింది. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి సూర్య తేజ, హెచ్ ఈ ఓ. కోటిరెడ్డి, సూపర్వైజర్, వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్, గురుదేవ్, రవి, హెల్త్ అసిస్టెంట్స్ రాజేష్, భూపతి, ఆరోగ్య కేంద్రం ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# ములుగు వార్త

# ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో మొదటి విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మొదటి విడత ఎన్నికలు జరుగనున్న గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి, ఏటూరు నాగారం మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి. ఎస్., జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుండి మినహాయింపు కల్పించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. మొదటి విడతలో 379 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలు జరుగనుండగా, 20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారానికి తెర

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

గ్రామ పంచాయతీ మెదటి విడత ఎన్నికలకు 9వ తేది సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి ఆయా మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కాలంలో బయట నుండి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఉండకూడదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలని ఆయన స్పష్టంచేశారు.

# బుద్దారం సిపిఎం అభ్యర్థికి కాంగ్రెస్‌తో సంబందం లేదు

**గార్ల, డిసెంబర్9, ప్రభాతవార్త:** గార్ల మండంలోని బుద్ధారం పంచాయతీ సిపిఎం అభ్యర్థికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీతో కాంగ్రెస్‌కు ఎలాంటి పొత్తులు లేవని పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా పార్టీ నాయకులు గుండా వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంగళవారం తాళ్లపల్లి కృష్ణాగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గార్లలో సిపిఐ పార్టీతో కలసి కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని మిగిలిన ఏ పార్టీతో కాంగ్రెస్ పార్టీకి పొత్తు లేదని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో శంషాద్‌బేగం, నాగేశ్వరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.



# సుమలతను గెలిపిస్తే అమోఘమైన అభివృద్ధి : మంత్రి సీతక్క

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



మండలంలోని పసర గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో భూక్య సుమలతను గెలిపిస్తే అభోగమైన అభివృద్ధి సాధ్యమని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో ఎన్నికల ప్రచారం లో విస్తృతంగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా శీతక్క మాట్లాడుతూ, ఇప్పటివరకు పంచాయతీ పరిధిలో నాలుగు కోట్లకు పైగా నిధులను వెచ్చించి అభివృద్ధి చేశామని అన్నారు. మరో నాలుగు కోట్ల రూపాయల పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇతరులు కూడా సర్పంచి పదవిని ఆశించారని వారిని ఒప్పించి సుమలతకు ఇవ్వడం జరిగిందని అన్నారు.నా సపోర్టు పంచాయతీరాజ్ శాఖ పంచాయతీలు అభివృద్ధి చేయా లంటే నా చేతిలోనే ఉంటుంది కాబట్టి మీ పంచాయతీ అభివృద్ధి కావాలంటే సుమలతను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. మూడు జిల్లాలకు కేంద్రంగా మారిన పసర అభివృద్ధి చెందాలంటే భారీగా నిధులు అవసరమని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సుమలతను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎంత అభివృద్ధి కావాలన్నా చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని, గెలిపించి ఇవ్వాల్సిన బాధ్యత స్థానికులదేనని అన్నారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని వచ్చిన అందరికీ నమస్కరిస్తున్నానని అన్నారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి ఒక ఎత్తు అయితే సుమలత గెలిచిన తర్వాత జరిగే అభివృద్ధి మరో ఎత్తు అంతకు రెట్టింపు అవుతుందన్న విషయాన్ని స్థానికులు గుర్తించాలని అన్నారు.

# బిఆర్ఎస్ జన ప్రభంజనం



జోరుగా ప్రచార హోరు

ఒక్క అవకాశం ఇచ్చి చూడండి

పారదర్శకమైన అవినీతి రహిత పాలన అందిస్తాం

గ్రామాన్ని కనివీని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తాం

అహర్నిశలు కృషిచేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాం

కాకుల మర్రి శ్రీలత లక్ష్మీ నరసింహారావు.



**ప్రభాతవార్త ఏ టూర్ నాగారం డిసెంబర్ 9:** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మీనరసింహారావు మంగళవారం మండల కేంద్రంలోని ఒడవాడ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించా లంటూ కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలిరాగ జనసంద్రంగా మారి ప్రచార హోరు జోరుగా సాగింది. అనంతరం బస్టాండ్ సెంటర్ నందు వారు మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇచ్చి చూడండి ,పారదర్శకమైన అవినీతి రహిత పాలన అందిస్తామని, గ్రామాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో గ్రామాన్ని ,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా లంచాలు లేని పారదర్శకమైన అవినీతి రహిత పాలన అందిస్తూ, అహర్నిశలు కృషిచేసి ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఆర్డీఓ కార్యాలయం బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసినప్పటికీ దానిని అమలు పర్చలేని కాంగ్రెస్ దద్దమ్మ ప్రభుత్వం తో ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు. . నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన కుటుంబం మాది అని, బస్‌డిపో, కరకట్టకు పునాదాలు, పోలీస్‌స్టేషన్ ప్రారంభించింది మా పెద్ద నాన విజయరామారావు అన్నారు. ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేసింది కాకులమర్రి కుటుంబం అని అన్నారు. ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకొని అవినీతి లేని గ్రామపంచాయతీ పాలన చూపిస్తానని అన్నారు. తమను ప్రజలు ఆశీర్వదిస్తే ఇంటి నిర్మాణాల అనుమతి కి దరఖాస్తు చేసుకుంటే అనుమతి పత్రాలు కొరియర్లలోఇంటికి పంపించడం జరుగుతుందని, సైడ్ కాల్వలు, సీసీ రోడ్లు, పచ్చదనం పరిశుభ్రత, సోలార్ సిస్టం వంటి అనేక పనులు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు . ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు .కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కా కుల మర్రి ప్రదీప్ రావు ,మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి ,వలి బాబా, సిద్ధంశెట్టి లక్ష్మణరావు , మాదరి రామయ్య, తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు ,జాడి భోజ రావు ,తురం పద్మ , విజయ, సప్పిడి రాంనర్సయ్య, గండేపల్లి నరసయ్య ,నగేష్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మీ

మద్దతు పలికిన ..బిజెపిమండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్.

**చిట్యాల, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** చిట్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తౌటమ్ లక్ష్మి ప్రచారంలో దూసుకుపోతున్నారు. మహిళా ఓటర్ల అండదండలతో ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వరుస క్రమంలో చివరన ఉన్న బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తనను ఆదరించి ,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. తవటం లక్ష్మి కుమారుడు తౌటర్ నవీన్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ముమ్మర ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రామాలయ ఆలయ నిర్మాణానికి తన వంతు ప్రత్యేక కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ , చలి వాగు స్మశాన వాటికకు వెళ్లే దారి నిర్మాణం కోసం ప్రత్యేక కృషి చేస్తామని, గ్రామాల్లో అపరిస్క ృతంగా ఉన్న సైడ్ కాలువలను నిర్మాణానికి కృషి చేస్తానని, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తానని హామీలు ఇస్తూ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఓటర్లు సర్పంచ్ అభ్యర్థి తౌటమ్ లక్ష్మికి అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు. చిట్యాల గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం తమకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని స్పష్టం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ సర్పంచ్ అభ్యర్థి తౌటమ్ లక్ష్మి కి మద్దతుగా నిలిచి ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, నాయకులు చింతల రమేష్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, పిట్టల రాజమౌళి, చిలుముల రమణాచారి, శ్రీనివాస్, చందు, సురేష్, రఘు, రాకేష్, రాజేష్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## ఏటూరునాగారం వార్త

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

ఒకరు మృతి, పలువురికి గాయాలు

**ప్రభాతవార్త ఏటూరునాగారం డిసెంబర్ 9 :** మండలం లోని చిన్నబోయినపల్లి జాతీయ రహదారి 163 పై వరంగల్ 2డిపో కు చెందిన సూపర్ లక్సరీ ఆర్టీసీ బస్సు అతి వేగంతో ద్వీచక్ర వాహనాన్ని ఢీకొని రహదారి పక్కనున్న ఇంట్లోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై వస్తున్న తండ్రీ కొడుకులిద్దరిలో తండ్రీ కాసం సంజీవరెడ్డి (60) అక్కడికక్కడే మృతి చెందగా కొడుకు భరత్ రెడ్డి కి తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ తో పాటు కొందరు ప్రయాణీకులకు స్వల్ప గాయాలవడంతో స్థానికుల సాయం తో 108 అంబులెన్సు లో ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి,అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్ కు తరలించారు.

# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి.

జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్.వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పీ.ఓ., ఓ.పీ.ఓ.ల శిక్షణ తరగతులను సందర్శించిన అబ్జర్వర్.

**ప్రభాత వార్త వాజేడు** ఎన్నికల్లో ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉండే



పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు(పీ.ఓ., ఓ.పి.ఓ. లు) సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్ అన్నారు. మంగళవారం వాజేడు మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మూడవ విడత లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల పై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను సందర్శించిన అబ్జర్వర్ పోలింగ్ విధులకు సంబంధించి కీలకమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని సూచించారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు మరియు మార్గదర్శకాలను అధికారులు తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ, మాస్టర్ ట్రైనర్, పిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యార్థులకు నాసా కిట్లు అందజేత

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్9,ప్రభాతవార్త:** శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులకు నాసా కిట్లను జేవిఆర్ హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ కుమార్ అందజేశారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాసాకు సంబందించిన టీషర్టులు, స్టీడీ మెటీ రియల్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచం లో భారతదేశానికి ప్రత్యేక స్థానం ఉందని, మన దేశం మేధావులకు నిలయం అన్నారు. విద్యార్థులు భాగా కష్టపడి నాసా ప్రాజెక్టులను అద్భుతంగా తయారు చేయాలన్నారు. నాసా కిట్లను అందుకున్న శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు, కృష్ణారావు, పార్వతి, గౌతమి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మధార్, డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, నాసా ఇంచార్జ్ కాశీ విశ్వనాథ్, పిఈటి యాకయ్య, ఉపాద్యాయులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కన్నా.. అడుక్కు తినడం మిన్న

**హనుమకొండ బ్యూరో: డిసెంబర్ 9..**

అవినీతి కన్నా.. అడుక్కు తినడం మిన్న.. అని పేర్కొంటూ మంగళవారం హనుమకొండలో నిర్వహించిన ర్యాలీ ప్రజలను ఆలోచింపజేసింది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం హన్మకొండలోని వేయి స్తంభాల గుడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. బిచ్చమెత్తుకొని జీవనం సాగించేవారు ఈ ర్యాలీలో పాల్గొనడం విశేషం. జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ, లోక్ సత్తా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. లోక్ సత్తా ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు బండారు రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విభాగాల్లో అవినీతి సర్వసాధారణంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి అధికారులను ఏసీబీ పట్టుకుని కేసులు నమోదు చేస్తున్న.. వారిపై చర్యలు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్ సత్తా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, జ్వాలా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారుల జీతభత్యాలు పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తోందని,అయినప్పటికీ ప్రజలకు అవినీతి రహిత సేవలు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీబీకి పట్టుబడిన అధికారులకు మళ్లీ పోస్టింగ్ లు ఇస్తున్నారని, మళ్లీ ఉద్యోగం ఇవ్వకుండా



నిబంధనలు కఠిన తరం చేయాలని ఉద్యోగ నుండి తొలగించాలని కోరారు. జీతాలు పింఛన్లు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులు, సిబ్బంది.. అడుక్కునే బిచ్చగాళ్ళ కంటే హీనమైన స్థితిలో ఉన్నారని అందుకే బిచ్చగాళ్ళతో ర్యాలీ నిర్వహించామని సుంకరి ప్రశాంత్ పేర్కొన్నారు. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనేందుకు యువత జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థలోచేరాలని పిలుపునిచ్చారు. మంగళవారం బిచ్చగాళ్లతో నిర్వహించిన ర్యాలీ ప్రజలను ఆలోచింపజేసింది నిజంగా.. అవినీతిపరుల కంటే బిచ్చగాడులే నయం అని ప్రజలు చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ వివి రావు, లోక్ సత్తా ఉద్యమ సంస్థ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జ్వాలా అవినీతి వ్యతిరేక కార్యవర్గ సభ్యులు అచ్చే అమర్నాథ్, బుర్రి కృష్ణమూర్తి, ప్రకాష్, గుండపు సాయిచెందు, ఎల్బీ కళాశాల ఎన్సీసీ విద్యార్థులు, వరంగల్ నగరంలో ఉన్న బిక్షగాండ్లు తదితరులు పాల్గొన్నారు.




# అంగవైకల్యం పై పడగ విప్పిన డయాలసిస్ భూతం

**ప్రభాతవార్త సుబేదారి :**

హనుమకొండ రాంనగర్ డిపో రోడ్ లోని బంజారా కాలనీలో నివసిస్తున్న గుగులోతు తిరుపతి జ్యోతిలు ఇద్దరూ పుట్టుకతో వికలాంగులు వీరిద్దరికీ 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వీరికి ముగ్గురు



సంతానం ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వికలాంగులు కావడంతో చిన్న చిట్కా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు ఈ క్రమంలో వికలాంగురాలైన జ్యోతికి ఈ మధ్యకాలంలో రెండు కిడ్నీలు కూడా క్షమించి పోవడంతో డయాలసిస్ చేపిస్తున్నారు ఈ క్రమంలో వారి యొక్క ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో డయాలసిస్ చేయించుకోవడానికి ఖర్చులకు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలియజేశారు ఈ క్రమంలో వారి యొక్క ఇల్లు గడవడం కూడా కష్టం గా ఉందని వాపోతున్నారు ఇప్పటివరకు కాలనీవాసులు తోపాటు ఇరుగుపొరుగు వారు వారికి తగినంత సాయం చేస్తూ చేయూతనందిచారు ఈ క్రమంలో వికలాంగులైన తిరుపతి యొక్క భార్య జ్యోతికి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సాయం చేయవలసిందిగా నిస్సాయ స్థితిలో దంపతులిద్దరూ దాతల కోసం ప్రార్థిస్తున్నట్లు జ్యోతి భర్త తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు

# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**హనుమకొండబ్యూరో: 9 డిసెంబర్**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని గ్రామపంచాయతీ ఎన్నికల హనుమకొండ జిల్లా సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మొదటి విడత మండలాల్లో మూడో ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులతో కలసి ఎన్నికల పరిశీలకులు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఈనెల 11న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించే భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల్లో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేసామని తెలిపారు. ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను ఆర్వోలు వెళ్లి పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ సామగ్రిని ఇప్పటికే ఆయా మండల కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఈ మూడు మండలాలకు సెలవు దినంగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ తనిఖీ చేయాలని ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లను చేయాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండ చర్యలు చేపట్టాలని, పోలింగ్ అనంతరం కౌంటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ ్మ రమాకాంత్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**రాయపర్తి ప్రభాతవార్త**

డిసెంబర్ 9 స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య.రాయపర్తి,ప్రజా పక్షం:స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కొత్తూరు గ్రామ స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య



అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్యా మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ద్యేయంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు.ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలైన త్రాగు నీరు సీసీ రోడ్లు,సైడ్ కాలువలు వంటి ప్రధాన సమస్యలను తీర్చుతానని అన్నారు.ప్రజలు తన గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ యువత డిమాండ్లను నెరవేరుస్తానని,వారి నమ్మకం కోసం బాండ్ రూపంలో రాసిస్తానని అన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనర్ ను కలిసిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

**డిసెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

రాబోవు మేడారం జాతర 2026 సందర్భంగా మర్యాదపూర్వ కంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను మంగళవారం కలిసి మేడారం జాతరకు సంబంధించి ఆర్టీసీ చేస్తున్న ఏర్పాట్ల గురించి, నడపవలసిన బస్సుల వివరాలు, జాతర కొరకు వచ్చే సిబ్బందికి చేయవలసిన ఏర్పాట్లు మరియు జాతరకు వచ్చే ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలు గురించి పోలీస్ శాఖ నుంచి ఆర్టీసీకి అందవలసిన సహకారం గురించి వివరంగా చర్చించడం జరిగింది. అనంతరం రీజినల్ మేనేజర్ జాతరకు సంబంధించి పోలీస్ శాఖ నుంచి కావలసిన సాకారం గురించి పోలీస్ కమిషనర్ కు మెమోర్నాడం సమర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జాతర



విజయవంతం చేయడానికి ప్రజలకు, ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండడానికి పోలీస్ శాఖ నుంచి కావాల్సిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపినట్లు రీజనల్ మేనేజర్ డి. విజయభాను తెలియజేశారు. కమిషనర్ ను కలిసిన వారిలో రీజినల్ మేనేజర్ తో పాటు హన్మకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్ కూడా ఉన్నారు.

# ఆర్టీసీ మెకానిక్ సూపర్వైజర్ తో మేడారం జాతర సమీక్షా సమావేశం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

**డిసెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల మెకానికల్ సూపర్వైజర్ లు ఎస్ డి ఐ లు, సేఫ్టీ వార్డెన్లు, స్టోర్ సూపర్వైజర్లు తో వరంగల్ రీజియన్ మేనేజర్ డి. విజయభాను రాబోవు మేడారం జాతర 2026 సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లు, నడపవలసిన బస్సులు, మరియు సిబ్బందికి ప్రయాణికులకు ఏర్పాటు చేయవలసిన సౌకర్యాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని పనులను వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.సమావేశం కి ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రీజినల్ మేనేజర్ దర్శనం విజయభాను రీజనల్ మాట్లాడుతూ డిపోల వారీగా ఆపరేషన్లకు సంబంధించి పలు సూచనలు చేయడం జరిగింది. మేడారం జాతర2026 జనవరి 25 నుండి ఫిబ్రవరి 1 వ తేదీ వరకు జాతర జరగనుందని జాతరకోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం గత జాతర సందర్భంగా నడిపిన బస్సులు ప్రయాణికుల కొరకు చేసిన ఏర్పాట్లను ఈ జాతరలో నడపవలసిన బస్సులకు సంబంధించిన ఏర్పాట్లు మరియు సిబ్బందికి, ప్రయాణికుల సౌకర్యాల గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. జాతరకు నడపవలసిన అన్ని బస్సులను ముందుగానే తనిఖీ చేసి, తగిన మరమ్మత్తులు చేసి జాతరకు సిద్ధంగా ఉంచాలని సూచించడం జరిగింది. జాతర సమయంలో ఎలాంటి బస్సు రిపేర్లు కానీ ఫెయిల్యూర్లు కానీ రాకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది. ఎస్ డి ఐ లు, సేఫ్టీ వార్డెన్లు ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జాతర సందర్భంగా వారికి కేటాయించే మేడారం డ్యూటీల గురించి వివరించడం జరిగింది. జాతర కోసం నడిచే బస్సులన్నీ ఒకే లైన్లో ఒకదాని తర్వాత ఒకటి వెళ్లేటట్టుగా తగు ఆదేశాలను డ్రైవర్ల అందరికీ ఇవ్వాలని మరియు రోడ్డు మీద బస్సుల



ఆపరేషన్ సింగిల్ లైన్ లో ఉండేటట్టుగా చూసుకోవాలని సూచించడం జరిగింది. అంతే కాకుండా జాతర ఆపరేషన్లలో పాల్గొనే డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితి గురించి కూడా సేఫ్టీ వార్డెన్లు అవగాహన కలిగి ఉండాలని పూర్తి ఆరోగ్యంతో డ్యూటీలు నిర్వహించడానికి వాళ్లకు కావాల్సిన మందులు మరియు వస్తువులు వారితోపాటు ఎల్లప్పుడూ ఉంచుకోవాలని డ్రైవర్లకు తగు దశ దిశా నిర్దేశం చేయాలని సూచించడం జరిగింది. స్టోర్ సూపర్వైజర్లందరినీ ఈ మేడారం జాతరకి బస్సుల రిపేర్ కు కావలసిన అన్ని వస్తువులను ముందుగానే ఇండెంట్ వేసి తెప్పించుకోవాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జాతరలో అనగా 2024 మేడారం జాతరలో ట్రాఫిక్ జామ్ వలన ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. ఈ కార్యక్రమంలో పి. మహేష్ ,వరంగల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్(ఎం) , కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఓ), ఏ రవీందర్, అకౌంట్స్ ఆఫీసర్, అన్ని డిపోల మెకానికల్ సూపర్వైజర్లు, ఎస్ డి ఐ, సేఫ్టీ వార్డెన్ , స్టోర్ సూపర్వైజర్లు పాల్గొనడం జరిగింది.

# తూర్పు కాంగ్రెస్ లో మల్లగుల్లాలు :జిల్లా అధ్యక్షుని మార్పుతో రగులుతున్న కుంపటి

## సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో బయటపడిన వర్గ పోరు
## ఇంచార్జ్ మంత్రి జిల్లా అధ్యక్షుని ఫోటో లేకుండానే వేడుకలు
## ఎవరికి వారే యమునా తీరే చందంగా తూర్పు నాయకులు
## కాంగ్రెస్ ను బ్రష్టు పట్టిస్తున్న నేతల వ్యవహారం
## నేతలపై మండిపడుతున్న కాంగ్రెస్ అభిమానులు ప్రజలు
## రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కొంప ముంచనున్న నేతల వైరం
## అధిష్టానం పట్టించుకోకుంటే ప్రతిపక్షాలకు అస్త్రం

*వరంగల్ సిటి డిసెంబర్9 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపించుకుంటే నాయకులు మాత్రం వర్గ విబేధాలతో పోటిపడుతున్నారు. ప్రచ్యన్న యుద్ధంకు తెరలేపి అధిష్టానంకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు కొత్త తలనోప్పులు తెచ్చిపెడుతున్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా తూర్పు కాంగ్రెస్ పార్టీ నాయుకుల తీరు కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.కాంగ్రెస్ పార్టీ గత జిల్లా అధ్యక్షులు ఉన్నప్పుడు అంతరంగిక రాజకీయ వర్గ పోరు రగులుతూ ఉండేది.జిల్లాకు కొత్త అధ్యక్షులుగా ఏరికోరి అధిష్టానం తెచ్చి పెడుతే జిల్లాలో మార్పు జరుగుతుందని భావించారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా తూర్పు రాజకీయాల్లో అంతరంగిక వర్గ పోరు మరోసారి బయటపడింది.మాజి మంత్రి,ఎమ్మెల్సీ,గత జిల్లా అధ్యక్షులు,కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా అధ్యక్షుడు,సీనియర్ నాయకులు,కార్పోరేటర్లు, మాజీ కార్పొరేటర్లు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అది అలా ఉంటే జిల్లాలోని కొంత మంది నాయకులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,కొండా వర్గీయులు మేమేం తక్కువ కాదంటూ ఏకంగా జిల్లా ఇంఛార్జి మంత్రి, జిల్లా అధ్యక్షుడు ఫోటో లేకుండానే సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.దీనితో తూర్పు రాజకీయల్లో వర్గ పోరు బాహాటంగానే మరో సారి బయటపడ్డాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.జిల్లాల్లో స్థానిక ఎన్నికలు తరుముకొస్తున్న వేళ జిల్లాలోని తూర్పు కాంగ్రెస్ పార్టీ నాయకుల వర్గ తీరు ప్రభావం అధిష్టానానికి, అటు పార్టీకి కొత్త తలనోప్పి తెచ్చిపెట్టేట్టు ఉందని సొంత పార్టీ నాయకులే వీరి తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి తూర్పు రాజకీయల్లో అంతరంగిక వర్గ పోరు జరుగుతూనే ఉంది.మాజీ మంత్రి ఎమ్మెల్సీ,జిల్లా అధ్యక్షురాలు,పార్టీ సీనియర్ నాయకులు మొదటి నుండి తూర్పు ఎమ్మెల్యే,జిల్లా మంత్రికి తమ వర్గ గళాన్ని వినిపిస్తూనే ఉన్నారు. అలాగే కొండా దంపతులు, కొండా వర్గీయులు,సీనియర్ నాయకులు తమ వర్గ బలంతో బహిరంగ విమర్శించిన సందర్భాలు కూడా లేకపోలేదు.తూర్పు రాజకీయం అదృష్టానికి, పార్టీ కార్యకర్తలకు తలనొప్పిగా మారిందని బావించి అధిష్టానం మందలించిన సందర్భాలు కూడా ఉన్నాయి.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకుడిని జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు ఇస్తే వర్గ పోరు సద్దుమణుగు అవుతుందని అధిష్టానం భావించారు. జిల్లా అధ్యక్షుడు మాత్రం సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో తూర్పు కాంగ్రెస్ అందరితో కాకుండా కొందరితో పాల్గొనడం, కొండా వర్గీయులు రాష్ట్ర మంత్రి,జిల్లా ఇంఛార్జి,జిల్లా అధ్యక్షుడు ఫోటో ప్లెక్సీలో లేకుండా బ్యానర్ కట్టి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించడంతో తూర్పులో మరోసారి అంతరంగిక వర్గ రాజకీయ దుమారం రేగిందని రాజకీయ విశ్లేషకులు, సొంత పార్టీ నాయకులు నోట వినిపిస్తుంది.ఎవరికి వారే తమ బలాన్ని నిరుపించుకోవాలని చూస్తున్నారో ఏమో తూర్పులో కాంగ్రెస్ పార్టీని బ్రష్టు పట్టిస్తున్న రీతిలో నేతలు వ్యవహారం ఉందని కాంగ్రెస్ అభిమానులు ప్రజలు నేతలపై మండిపడుతున్నారు. తూర్పులోని నేతల తీరుతో స్థానిక ఎన్నికలపై ప్రభావం చూపడమే కాకుండా వచ్చే స్థానిక ఎన్నికలలో కొంప ముంచే పరిస్థితులు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు,జిల్లా నాయకులు,కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. తూర్పు రాజకీయాలను ఇలాగే అధిష్టానం ఒదిలేస్తే ప్రతిపక్షాలకు అస్త్రంగా మారి పెద్ద మొత్తంలో కార్యకర్తలను కోల్పోయి, పార్టీ ఉనికిని కోల్పోయే పరిస్థితులు తలేత్తుతాయని రాజకీయ విశ్లేషకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భావిస్తున్నారు.








## ప్రచారానికి తెర

*వరంగల్ డిసెంబర్9 ప్రభాతవార్త*

గ్రామ పంచాయతీ మెదటి విడత ఎన్నికలకు ఈరోజు (డిసెంబర్ 9వ తేది) సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి ఆయా మండలాల్లో



సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కాలంలో ఇతర ప్రదేశాల నుండి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఉండకూడదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వేములకొండ సంపత్

*వరంగల్ సిటి డిసెంబర్9 ప్రభాతవార్త*

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘానికి చెందిన నిర్మాణ కార్మికుడు గంగారపు యాదగిరి మరణించిన విషయాన్ని తెలుసుకుని రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇంఛార్జి వేములకొండ సంపత్ మృతుడి స్వగ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.బిఎన్అర్ కేఎస్ సంఘం నాయకులు పలువురు యాదగిరి అంతిమ యాత్ర లో పాల్గొన్నారు.అనంతరం యాదగిరి కుటుంబానికి సంఘం అన్ని విధాలా అండగా ఉంటుందని వేములకొండ సంపత్ అన్నారు.అలాగే మా వంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ అంతిమ యాత్ర లో



హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి అజీముద్దీన్,ఏనుట్ల సదన్ రావు,జోగు సాంబయ్య, సందెల రాజయ్య, కొమురయ్య,గంగారపు అశోక్,బైరి శ్రీకాంత్,చిలుక గణేష్,వల్లపు మల్లయ్య స్థానిక భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దీక్షతో ఢిల్లీ పీఠం వణికింది

### డిసెంబర్9 చారిత్రాత్మక దినం ఉద్యమకారుల త్యాగం మరువలేనిది

### వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్

*వరంగల్ సిటి డిసెంబర్9 ప్రభాతవార్త*

కేసిఆర్ చేపట్టిన దీక్ష తో డిల్లీ పీఠం వణికి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తెలంగాణ ప్రజల ఆకాంక్షల సహకారానికి తొలి అడుగు పడ్డ చారిత్రక రోజు డిసెంబర్9 అని వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ అన్నారు.ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి డిసెంబర్ 9, 2009 నాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన చేసిన సందర్భంగా విజయ్‌దివాస్ గా నియోజకవర్గ కేంద్రాలలో విజయోత్సవాలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పడమర కోట చమన్ లో విజయ్ దివాస్ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా జంక్షన్ లోని బొడ్రాయి కి కొబ్బరికాయ కొట్టి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి,తెలంగాణ తల్లి విగ్రహానికి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం విజయ్ దివాస్ కార్యక్రమం లో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజు డిసెంబర్ 9 అన్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ప్రజల చావు కేకలు చూసిన కేసిఆర్.తాను సచ్చుడో తెలంగాణ వచ్చుడో అంటూ కేసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష యావత్ భారతదేశాన్ని కదిలించింది.తన ఉద్యమ నాయకుడు ఆరోగ్యం క్షేనిస్తున్నదన్న ఆందోళనతో తెలంగాణలోని ప్రతి ఒక్కరు రోడ్లెక్కి ఆందోళనకు దిగటంతో ఆనాటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.ప్రపంచ శాంతియుత ఉద్యమ చరిత్రలో ఇది ఒక అద్భుతమైన ఘట్టమని నరేందర్ అన్నారు.16 సంవత్సరాల చరిత్రకు విజయ దినోత్సవాలు నిర్వహించడం అనేది గొప్ప విషయం అని అన్నారు.అనంతరం నరేందర్ పలువురి తో కలిసి సికిఎం ప్రభుత్వ వైద్యశాలలో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు ,డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జ్ లు, మహిళ,యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మొదటి విడత ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

## - ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు ఈనెల 11వ తేదీ జరగనున్న మొదటి విడత సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల సంఘం కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత ఎన్నికలు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. స్టేజ్ 2 ఆర్.ఓ.లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, పోలింగ్, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ అందించి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌళిక కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా మండల కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్‌కేంద్రం వద్ద బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకులు రవికిరణ్ మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను కూడా పరిశీలించామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.




# మొదటివిడత ఎన్నికల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
ఈనెల 11వ తేదీన జరిగే మొదటివిడత ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.మొదటి విడత ఎన్నికల ఏర్పాట్ల మీద తహసీల్దార్, ఎంపీడీఓలకు మంగళవారం గూగుల్ మీటింగ్ ద్వారా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పక్కాగా అన్ని ఉండాలన్నారు.పోలింగ్ సిబ్బంది మెటీరియల్ వెరిఫికేషన్ చేసుకోవాలని, చెక్‌లిస్ట్ ప్రకారంగా అన్ని తీసుకున్నాకనే పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలన్నారు. ట్రైనింగ్ సెంటర్‌ని కూడా పెట్టాలని, మాస్టార్ ట్రైనర్‌లు పోలింగ్ అధికారుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు.సర్పంచ్, వార్డ్ కి ఎన్నికలకు తగ్గట్టుగా బ్యాలట్ పేపర్ పంపిణి పక్కాగా జరగాలన్నారు.ప్రతీ బ్యాలట్ పేపర్ మీద ఆర్వోసంతకం ఉండాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ ప్రక్రియ పక్కాగా జరగాలని, ప్రతీపోలింగ్ అధికారి తప్పకుండ ఐడి కార్డు కలిగి ఉండాలని, నిర్ణిత గడువులో వివిధ రకాలనివేదికలు ఇవ్వాలన్నారు.పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు లేకుండా తగు సౌకర్యాలు ఉండాలన్నారు.కౌంటింగ్ అయిపోయాక వెంటనే ఉప సర్పంచ్ ఎన్నికని నిర్వహించాలన్నారు.ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1వరకే ఎన్నిక సమయం ఉన్నందున వందశాతం పోలింగ్ జరిగేలా గ్రామాల్లో టామ్ టామ్ వేయించి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు.




# రాజకీయ విలువలు, నిబద్ధతకు ప్రతీక సోనియాగాంధీ

## - డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
తెలంగాణ రాష్ట్ర ప్రధాత, రాజకీయాల్లో విలువలు, నిబద్ధతకు ప్రతీక అయిన సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లాలోని కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ జరగడం గర్వకారణంగా ఉందని జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ అన్నారు. మంగళవారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ నేతల మధ్య కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో ముందుకు నడిపించిన దృఢ నాయకత్వం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన చారిత్రాత్మక నిర్ణయం, ఆమె ఆరోగ్యం, ఆయురారోగ్యం, దీర్ఘాయువు కోసం మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తికాకముందే ఇచ్చిన హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత పాలకులు గడీలపాలన చేసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 హైదరాబాద్ వేదికగా రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణాన్ని బలోపేతం చేయడం, పరిశ్రమలు, స్టార్టప్స్, విద్య, ఆరోగ్య, ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో విస్తృత అభివృద్ధి కోసం ప్రోత్సహిస్తున్నారు.తెలంగాణను రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా, అంతర్జాతీయంగా ఆకర్షణీయ కేంద్రంగా మార్చడం, పోటీ పక్క రాష్ట్రాలతో కాదు ప్రపంచ దేశాలతో" అనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వం తప్పుచేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని అవినీతి లేని పాలన చేస్తున్నారన్నారు. విద్యలో మన ఊరు మనబడి పనులు వేగవంతం, డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు, ఆరోగ్యం విషయంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందుల కొరత తగ్గింపు, డాక్టర్లు, నర్సుల నియామకాలు, డయాగ్నస్టిక్ సేవల బలోపేతం, వ్యవసాయంలో కరువు మండలాలకు ప్రత్యేక చర్యలు, రైతుబాకీల చెల్లింపుల వేగవంతం, అలాగే మహిళలకు విద్య, ఉపాధికి కొత్తపథకాలు చేపట్టారని, 24గంటల నాణ్యమైన విద్యుత్ ఏర్పాటు, రోడ్లు, నీరు, అభివృద్ధి పథంలో ప్రత్యేక దృష్టిసారిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని కొత్త దశలో నడిపిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పటిష్ట అడుగులు వేస్తుందన్నారు.



# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

బచ్చన్నపేట, డిసెంబరు 9 ప్రభాతవార్త :
గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి మాసుద్ అన్నారు. మంగళవారం ఆలీంపూర్ గ్రామంలో ఇంటింట ప్రచారం భాగంగా ఆలింపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాకాల లలితను భారి మేజార్టితో గెలపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందన్నారు.



జనగామ వార్త

# మహిళలపై డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు అవగాహన

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు 9 ప్రభాతవార్త :
జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ గ్రామ పరిధిలో జనగామ జిల్లా ఆధ్వర్యంలో, మారీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మంగళవారం మహిళలపై డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమానికి గ్రామ మహిళా రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఆన్‌లైన్ భద్రత, డిజిటల్ హక్కులు, సహాయ సేవలపై సమాచారాన్ని అందించారు. డిజిటల్ వేధింపుల రకాలు, వాటి మానసిక-ఆర్థిక ప్రభావం, చట్టపరమైన రక్షణ, ఫిర్యాదు విధానం, ప్రభుత్వ-స్వచ్ఛంద సంస్థల మద్దతు వంటి అంశాలపై పాల్గొన్నవారికి వారు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఇలాంటి వేధింపులపై నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు సూర్యనారాయణ, పూర్ణ, మారీ సంస్థ ప్రతినిధులు పీయుఎం, మేనేజర్ వెంకటేశ్వర్లు, రీచా (జెండర్ ఆఫీసర్), ఫీల్డ్ ఆఫీసర్లు మమత, నాగేందర్ పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

జనగామ టౌన్, డిసెంబరు 9 ప్రభాతవార్త :
జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్‌షాలోమ్, డీసీపీ రాజమహేంద్రనాయక్, సీఈఓ జడ్పీమాధురి షా, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# స్వరాష్ట్ర స్వప్నాన్ని నెరవేర్చిన మహోన్నతురాలు సోనియాగాంధీ

**నర్సంపేట,డిసెంబర్ 9,ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర స్వప్నాన్ని నెరవేర్చి తెలంగాణ తల్లిగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన తల్లి శ్రీమతి సోనియాగాంధీ అని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.యూపీఏ చైర్ పర్సన్ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకలల్లో పాల్గొని సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చి నాలుగున్నర కోట్ల ప్రజల కలను సహకారం చేసి



ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ అని కొనియాడారు.సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని, ఆమె లేనిదే ప్రత్యేక రాష్ట్రం లేదని అన్నారు.ఇది రాష్ట్ర ప్రజల పండుగని కాంగ్రెస్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్లు కొల్లూరి మధుకర్, సలోద్దిన్ ఆయుబ్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రామ, పట్టణ మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుల శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# అమృతండా గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవం

**చెన్నారావుపేట,డిసెంబర్9,ప్రభాతవార్త**

అభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్నికలకు పోకుండా అందరి సమిష్టి నిర్ణయంతో గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా చేసుకుని ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని అమృతండా గ్రామంలో స్థానిక ఎన్నికల్లో భాగంగా మంగళవారం ప్రక్రియ ముగియడంతో బడిలో ఒక్కొక్కరు మాత్రమే ఉండడంతో వారు గెలుపొందినట్లుగా అధికారులు ప్రకటించారు.సర్పంచ్ అభ్యర్థిగా బోడ వీరా సింగ్( కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి) ఉపసర్పంచ్ బోడ సంపత్( బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి) ఒకటవ





వార్డు సభ్యుడిగా బోడ శ్రీనివాస్. రెండవ వార్డులో బానోత్ రవీందర్ మూడో వార్డులో బోడా నాలుగులో బోడ సంతోష్, ఆరులో బోడ స్వరూప ప్రవీణ్, ఏడులో లావణ్య రవి, ఎనిమిదిలో బోడ కాంతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గొల్ల భామ తండాలో వార్డుల ఏకగ్రీవం.కాగా మండలంలోని గొల్లభామ తండాలో 8 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఒకటవ వార్డులో ఈరమ్మ, రెండులో నీల మూడులో భాస్కర్,నాలుగులో స్వామి, 5లో వనిత, ఆరులో గీతా,ఏడులో రాజు, 8లో దేవులి లు ఎన్నికయ్యారు.అలాగే మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో ఏడు ఎనిమిది వార్డులలో ఇద్దరి నామినేషన్లు స్క్రూటీలో పోవడంతో ఏడవ వార్డులో మాలోతు పద్మ ఎనిమిదవ వార్డులో భూక్య యాదమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సఖి సెంటర్ సేవలపై అవగాహన కార్యక్రమం

**ఖానాపురం,డిసెంబర్ 9,ప్రభాతవార్త**

ఖానాపూర్ మండలంలోని అయినపల్లి లో గల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో సఖి సెంటర్ కేసు వర్కర్ స్వప్న డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ హర్షిత పాల్గొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధులశాఖ అధ్వర్యంలో పనిచేస్తామని, మహిళలకు మరియు పిల్లలకు ఇలాంటి ఇబ్బందులు ఎదురైనా సంప్రదించవచ్చు అని,18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అలా చేస్తే చట్టకరమైన చర్యలకు అర్హులవుతా రన్నారు బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం, సైబర్



క్రైమ్ గురించి, అమ్మాయిలు ఆజాగ్రత్తగా ఉంటే ఎలా మోసపోతారో వివరించారు. అలాగే సఖి సెంటర్లో అందించే సేవలు వైద్య సహాయం, కౌన్సిలింగ్, పోలీస్ సహాయం,న్యాయసహాయం, తాత్కాలిక వసతి ఉంటాయని అన్నారు.అత్యవసర సమయాలలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 1098, 181, 14567, 1930 వంటి వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# ఓటర్ చైతన్య అవగాహన కార్యక్రమం

**నర్సంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని లక్నెపెల్లి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల,బస్ స్టాండ్ సెంటర్ లలో వరంగల్ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో ఓటరు చైతన్య అవగాహన, కళాజాత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు, జిల్లా ఫుడ్ అడ్వైసరీ కమిటీ మెంబెర్ బెజ్జంకి ప్రభాకర్ విద్యార్థులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుచు గ్రామాలలో జరుగబోయే గ్రామ పంచాయితీ ఎన్నికలలో ప్రతీ ఓటు హక్కు కలిగిన ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొని వంద శాతం ఓటింగ్ నమోదు అయ్యేట్లుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు తమ



తల్లిదండ్రులకు ఓటరు చైతన్య కరపత్రాలు అందజేసి ఓటింగ్ లో పాల్గొనే విధంగా అవగాహన కల్పించాలని కోరినారు.ఎస్సి,ఎస్టీ వినియోగదారుల కన్వీనర్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి మాట్లాడుచు ప్రజలందరూ నిజాయితీ గల గ్రామ అభివృద్ధి కి పాటుపడే అభ్యర్థులను ఎలాంటి మధ్యం, డబ్బులు లాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా, స్వచ్ఛంధంగా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యం ను కాపాడాలని తెలియజేశారు.కార్యక్రమంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా అధ్యక్షులు, స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం గౌడ్, వెంకట్రామనర్సయ్య, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య, ఉపాధ్యాయిని మమత, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నర్సంపేట వార్త

# ఎన్నికల అధికారులకు శిక్షణ

## -రెండవ విడుత సాధారణ ఎన్నికలపై పిఓలకు శిక్షణ





**దుగ్గొండి,డిసెంబర్9,ప్రభాతవార్త**

రెండవ విడుత సాధారణ గ్రామపంచాయితి ఎన్నికలపై పిఓలకు శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో జరిగింది.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి మాట్లాడుతూ ఈనెల 14న జరుగు గ్రామపంచాయితి ఎన్నికలు పిఓలు విధులు ఎలా నిర్వహించాలి అన్నారు.ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.బ్యాలేట్ బాక్స్‌లు వినియోగం గుర్చి వివరించారు.పిఓలు తీసుకోవాల్సిన విధులపై అవగాహన కల్పించారు.ఈ శిక్షణలో 271మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ డాక్టర్ వెక్కల అరుంధతి, ఎంపిఓ రాజేశ్వర్‌రావు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాంబాబు, మాస్టర్ ట్రైనర్స్ రఘుపతి, రమేష్,రాజు, భాగ్య,పిఓలు మొగిలి,ప్రవీణ్‌కుమార్, రమాదేవి, వాసవి,సృజన,కుమార్ ,రాజిరెడ్డి,ధనలక్ష్మీ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మొదలైన రైతన్న కష్టాలు

## -బారులు తీరుతున్న అన్నదాతలు బారులు



**నల్లబెల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

ప్రస్తుతం సాగులో ఉన్న మక్కజొన్న,మిర్చి, పంటలకు అవసరమైన యూరియా బస్తాలు లేక అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్లో యూరియా బస్తాలు ఉన్నాయని తెలుసుకున్న అన్నదాతలు సోమవారం అర్ధరాత్రి సుమారు రెండు గంటల నుండి క్యూలైన్లో బార్లు తీరారు. అనంతరం అన్నదాతలు యూరియా బస్తాలు అన్న రైతులకు అందుబాటులో లేవకపోవడం పట్ల ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ అన్నదాతకు యూరియా కష్టాలు తప్పేటట్లు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం క్యూ లైన్ లో ఉన్న అన్నదాతలకు టోకెన్ సిస్టం ద్వారా యూరియా బస్తాలు అందించడంతో కొంతమంది రైతులు యూరియా లేక వెనుతిరిగారు స్టాక్ ఉన్నంతవరకు యూరియా అందుకోవడం పట్ల యూరియా అందని రైతులు నిరుత్సాహంతో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందు అంచనా వేసి అనుకున్న విధంగా సాగుకు సంబంధించిన యూరియా బస్తాలు నిల్వ ఉంచాలి తప్ప ఇలా రైతులను ఇబ్బందికి గురి చేయడం బాధాకరమని అన్నదాతలు పేర్కొన్నారు. దీనికి సంబంధిత దీనికి సంబంధిత వ్యవసాయ శాఖ అధికారుల సైతం ఏం చేయగలరు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్నదాతల యూరియా సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి తాగుకు అవసరమయ్యే యూరియా బస్తాలను ముందుగానే నిల్వ చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నదాతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త** భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావటి రజిత రవి కత్తెర గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా అత్యధిక మెజారిటీతో గెలిపించండని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావటి రజిత రవి గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల నిర్వహించారు. ముందుగా చెల్పూర్ బస్టాండ్ సెంటర్ నుండి కాపువాడ(మొరంగడ్డ) మీదుగా రామాలయం సెంటర్ వరకు భారీ ర్యాలీ తీశారు. అభ్యర్థితో కలిసి ఎమ్మెల్యే ప్రచార రథంపై నుండి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బస్టాండ్ సెంటర్, కాపువాడ మరియు రామాలయం సెంటర్ లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... చెల్పూర్ గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తోనే సాధ్యమన్నారు. చెల్పూర్ గ్రామాన్ని జెన్కో మరియు సింగరేణి నిధులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రూ.5 కోట్లతో జెన్కో నిధులతో చెల్పూర్ లో మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులకు కొద్దిరోజుల కిందటే శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. కర్నాలకుంట శివారు భూములను రైతులకు త్వరలోనే పట్టాలను అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. రూ.2 కోట్లతో చెల్పూర్ నుండి బొబ్బలోని పల్లి వరకు బీటీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ.50 లక్షలతో కుందూరుపల్లి నుండి ఎర్ర చెరకు వరకు రోడ్డు నిర్మాణ పనులు, రూ.41 లక్షలతో చెల్పూర్ నుండి కుందూరుపల్లి వరకు సెంట్రల్ లైటింగ్ పనులు, ఎస్సీ కాలనీలో అంగన్వాడీ భవనం, మహిళా సమాఖ్య భవనము, 1000 క్వార్టర్స్ లో పిరమిడ్ ధ్యాన కేంద్రం, కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ గోడ, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, శివాలయం, రామాలయం లకు ప్రహరీ గోడ, నల్లకాలువ పూడిక తీత పనులు మరియు 92 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఎన్నికల్లో కావటి రజిత రవి కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, రాబోయే రోజుల్లో చెల్పూర్ ను నియోజకవర్గంలోనే మోడల్ విలేజ్ గా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# కేటీకే 5వ గనిలో వార్షిక భద్రత పక్షోత్సవాలు

**భూపాలపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5 గని లో 56 వ వార్షిక భద్రత పక్షోత్సవాలు అంగరంగ వైభవంగా ఉత్సాహంగా ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, భద్రత కమిటీ కన్వీనర్ వి .శ్రీనాథ్ ముఖ్య భద్రత కమిటీ అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గని మేనేజర్ మాచర్ల రమేష్ అతిథులను సాదరంగా ఆహ్వానించి దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఉద్యోగులు కోలాటం, మంగళ వాయిద్యాల మధ్య అతిథులను ఆహ్వానించారు. తదుపరి సేఫ్టీ ఫ్లాగ్ ను భద్రత కమిటీ కన్వీనర్ వి. శ్రీనాథ్ ఆవిష్కరించారు. అలాగే అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ..... ప్రతి ఒక్క వ్యక్తి కి భద్రత అనేది ఇంటి నుండే మొదలు కావాలని తెలియజేశారు. సింగరేణి సంస్థలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రతి ఉద్యోగి సురక్షితంగా ఇంటికి చేరడం మేనేజ్‌మెంట్ యొక్క ప్రధాన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల చిన్న తప్పిదమూ పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించి, ఎస్ ఓ పీ ల ప్రకారం పని చేయాలన్నారు, భద్రతపై మరింత బలోపేత చర్యలు తీసుకోవడం, ఆధునిక పరికరాల వినియోగం, నిరంతర శిక్షణా కార్యక్రమాల ద్వారా మైనింగ్ కార్యకలాపాలను మరింత సురక్షితదిశగా తీసుకెళ్లడంలో సింగరేణి ముందంజలో ఉందని చెప్పారు. ప్రతి షిఫ్ట్‌లో భద్రతా చర్చలు, మాక్ డ్రిల్స్, ఫస్ట్ ఎయిడ్ శిక్షణ, భద్రతా పరికరాల తనిఖీ, ప్రమాదాల విశ్లేషణ వంటి కార్యక్రమాలు సిబ్బంది పాల్గొనేవిధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం సేఫ్టీ కన్వీనర్ వి. శ్రీనాథ్ మాట్లాడుతూ భద్రత అనేది సంస్థ అమలు చేసే నియమం మాత్రమే కాక, ప్రతి కార్మికుడి వ్యక్తిగత బాధ్యత అని అన్నారు. భద్రతా ప్రమాణాలను భద్రతపై ప్రతిఒక్కరూ మరింత అప్రమత్తతతో పనిచేయాలని, ప్రమాదరహిత సింగరేణి నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఆడిచర్ల శ్రీనివాస్ కళా బృందం సేఫ్టీ పై అవగాహన నాటికను ప్రదర్శించారు అదేవిధంగా సిపిఐ డెమో టెస్ట్ ప్రదర్శన ఇచ్చిన తీరును చూపర్లను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్. లక్ష్మణ్, వి. రాధాకృష్ణ, అఫ్సర్ పాషా, ఎం. కిరణ్ కుమార్, కె. అమరనాథ్, శ్రీనివాసరావు, డాక్టర్ రాహుల్, టి. రాజన్న, ఏ. రాజు, ఏ. కిరణ్ కుమార్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయ కులు ఎం. రమేష్, మధుకర్ రెడ్డి, భూపాల్ పల్లి ఏరియా అధికారులు కృష్ణ ప్రసాద్, ఎర్రన్న, ఎం. రవీందర్, ఎఐటియుసి పిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి, ఐఎన్‌టియుసి పిట్ కార్యదర్శి గట్టు రాజు, రక్షణ అధికారి చంద్రశేఖర రావు, సంక్షేమ అధికారి సందీప్ పాల్గొన్నారు.

# ఘనంగా విజయ్ దివాస్

**భూపాలపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ ఆమరణ దీక్ష ఫలితం ఆనాడు నేటి రోజున తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటన వెలువడి యావత్తు తెలంగాణ ప్రజలు ఆనందోత్సవాల నడుమ సంబురాలు చేసుకున్న రోజుని ఆనాటి ఉద్యమస్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశానుసారం మంగళవారం భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్ గారి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి విజయ్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద,అంబేద్కర్ విగ్రహానికి అదే విధంగా ప్రో. జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం నిర్వహించారు. తదానంతరం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ అధ్యక్షులు కటకం జనార్దన్ , పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కల్లెపు రఘుపతి రావు మాట్లాడుతూ కేసీఆర్ నవంబర్ 29 తారీఖున తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే సంకల్ప బలం తో 11 రోజుల ఆమరణ నిరాహార దీక్షకి తలొగ్గి డిసెంబర్ 9వ తేదీన అర్ధరాత్రి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడం జరిగింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కేవలం కేసీఆర్ గారు మరియు యావత్తు తెలంగాణ ప్రజలు ఏకమైన వేళ,ఎందరో అమరవీరుల ప్రాణాత్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం తప్ప,కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి తో ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్ దీక్షని అవహేళన చేసే విధంగా మాట్లాడుతున్నారనీ, వారు ఎన్ని కుట్రలు చేసిన,కెసిఆర్ పేరు సూర్యచంద్రులు ఉన్నంతవరకు చిరస్థాయిగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, మాజీ కో ఆప్షన్ మెంబెర్స్, అర్బన్ పార్టీ నాయకులు, యువజన, విద్యార్థి నాయకులు, వార్డ్ అధ్యక్షులు, మహిళా, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



## జయశంకర్ వార్త



# కండక్టర్ పై ప్రయాణికుల దాడి

**భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**



భూపాలపల్లి ఆర్టీసీ డిపోకు సంబంధించిన కండక్టర్ పై దాడి జరిగిన సంఘటన అంబేద్కర్ సెంటర్లో చోటుచేసుకుంది.. ప్రయాణికులు తెలిపిన ప్రకారం ప్రయాణికుల కోసం అంబేద్కర్ చౌక్ లో కండక్టర్ బస్సు ను ఆపగా బస్సులో ప్రయాణిస్తున్న కొంతమంది ప్రయాణికులు అతనిపై ఒకసారిగా బూతులు తిడుతూ కొడుతూ రక్తం వచ్చేలా తీవ్రంగా కొట్టడం జరిగిందని అందులో ప్రయాణిస్తున్న వారు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా పోలీస్ కానిస్టేబుల్ వచ్చి అందులో ప్రయాణిస్తున్న నిందితులను స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పజెప్పడం జరిగింది.. ఈ ఘటనపై విచారణ జరిపి దురుసు ప్రయాణికులపై కేసు నమోదు చేయాలని బస్సులో ప్రయాణిస్తున్న మిగతావారు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలవేళ బెల్ట్ షాపులపై పోలీసుల ఉక్కుపాదం..

**17 మందిపై కేసులు..67 లీటర్ల లిక్కర్ స్వాధీనం...**

**22 వేల విలువైన మద్యం సీజ్...**

బెల్ట్ షాపులు నడిపితే కఠిన చర్యలు తప్పవు..

మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్



**మహాముత్తారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలు సక్రమంగా సజావుగా నిర్వహించాలనే ఉద్దేశంతో మంగళవారం మహాముత్తారం మండలంలోని ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించే వ్యక్తులను గుర్తించి అట్టి బెల్ట్ షాపులపై మహాముత్తారం పోలీసులు దాడులు నిర్వహించినట్లు ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. మండలంలోని జీలపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై, ములుగు పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల పైన, యమన్ పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తుల పైన, బోర్లగూడెం, స్తంభంపల్లి, పెగడపల్లి గ్రామాలకు చెందిన ఒక్కొక్క వ్యక్తి పైన మొత్తంగా 11 మంది వ్యక్తుల పైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి సుమారు 22 వేల రూపాయల విలువ గల 67 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ లిక్కర్ ను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగినదన్నారు. మండలంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకొని పడతాయని ఈ సందర్భంగా మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ హెచ్చరించారు. వారితో పాటు ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ ఖాతా తెరిచిన స్తంభంపెల్లి(పీకే) సర్పంచ్..

**మండలంలో జోరుగా కాంగ్రెస్ హవా...!**




**మహాముత్తారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త** మహాముత్తారం మండలం లోని స్థంభంపల్లి(పీకే) సర్పంచ్ ఏకగ్రీవం అయింది. చీపురు రాజక్క మల్లయ్య ల ఒకే నామినేషన్ రావడంతో అధికారులు ఏకగ్రీవంగా ప్రకటించారు. మండలంలో సర్పంచ్ కాంగ్రెస్ ఖాతాలో పడింది. ఏకగ్రీవం అయినట్లు అధికారులు నేడు ప్రకటించానున్నారు. అదేవిధంగా వార్డు సభ్యులకు ఒక్కో నామినేషన్ రావడంతో వారిని కూడా ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

# మొదటి విడుత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆమె మాట్లాడుతూ మొదటి విడుతలో 3882గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లకు, 27628వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 37562 పోలింగ్ కేంద్రాల్లో 56,19,430మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి 12,960, వార్డులకు 65,455 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. ఓటర్లు ఓటు వేసే సమయంలో ఓటరు గుర్తింపు కార్డు, రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించిన 18రకాల ప్రత్యమ్నాయ కార్డుల్లో ఏదేని ఒక దానిని చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్‌కు గంట ముందు మాక్‌పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, పోలింగ్



ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఫలితాల అనంతరం వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ మొదటి దశలో జరుగనున్న ఐదు మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి లెనిన్ వత్సల్‌టొప్పో, ఎన్నికల వ్యయ పరిశీలకులు మధుకర్‌బాబు, శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, హనుమనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్9,ప్రభాతవార్త:**



ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలను మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని నర్సంపేట బైపాస్ వద్ద టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానిగా అవకాశం వచ్చినా తాను స్వీకరించకుండా పివీ నర్సింహరావుకు అవకాశం ఇచ్చారని, తర్వాత 2004,2009లో పార్టీ అధికారంలోకి వచ్చి ప్రధానమంత్రి పదవి అవకాశం ఉన్నా దేశ ఆర్థికవేత్తగా ఉన్న మన్మోహన్‌సింగ్‌ను రెండుపర్యాయాలు ప్రధానిని చేశాన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసినా విద్యార్థుల బలిదానాలు చూసి చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించి నాలుగుకోట్ల ప్రజల కలను నెరవేర్చిందన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీని ప్రధానిని చేసే వరకు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, అరుణ్, లింగాల వీరభద్రం, శంకర్, రామచంద్రు, పోతురాజు రాజు, లక్ష్మీ, నిమ్మల శ్రీను, నారాయణ, సత్య మనోరమ, విజయ, విజయలక్ష్మీ, వెంకటస్వామి, చరణ్, వెంకన్న, రమేష్, ప్రసాద్, రవి, గఫూర్, రాము, దుర్గేష్, రాజు, అశోక్, రాంబాబు, విజయ, రాజమ్మ, మాధవి, నాగమణి, సుజాత, పద్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్‌టైం జాబ్ ప్రమోషన్స్ పేరుతో సైబర్ మోసం

**-టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి**

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్9,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్ట్‌టైం జాబ్ ప్రమోషన్స్ పేరుతో సైబర్ మోసం జరిగిందని టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వారు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని బాధితునికి వాట్సప్ ద్వారా జీవిక భాస్వర్ అనే పేరుతో పార్ట్‌టైం జాబ్ ద్వారా ప్రమోషన్స్ చేస్తే అధిక లాభాలు వసానతయని చెప్పి ఐడి క్రియేట్ చేసుకొని బ్యాంక్ డిటియేల్స్ అప్‌లోడ్ చేసుకొమని లింక్ పంపగా దాని ద్వారా లోధా గ్రూప్ ప్రీమియం పోర్టల్ ఐడి క్రియేట్ చేసుకోగా డెమో వర్క్‌కోసం రూ.10వేలు నాన్ విత్‌డ్రాల్ బాధితుని అకౌంట్‌లో వేశారు. దాంతో నమ్మకం కుదిరిన బాధితుడు వారి ఇచ్చిన అకౌంట్ నెంబర్లకు రూ.1,03,730 పంపగా మరోక లగ్గరీ ప్రమోషన్ వచ్చిందని దానికి గాను మరికొంత డబ్బు చెల్లించాలని చెప్పగా డబ్బులు చెల్లించే క్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్ నుండి ఫోన్‌చేసి మీరు చేస్తున్న లావాదేవిలు మోసపూరితమైనవని హెచ్చరించడంతో తాను సైబర్ నేరాళ్ల చేతిలో మోసపోయానని గ్రహించి 1930కి సమాచారం ఇచ్చి స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి


**చిన్నగూడూరు,డిసెంబర్9,ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ కోరారు. మంగళవారం చిన్నగూడూరు మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని గుండంరాజుపల్లి, పగిడిపల్లి, జయ్యారం, మన్నెగూడెం, ఉగ్గంపల్లి, విస్సంపల్లి, గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని మీకు అండగా ఉంటామన్నారు. గత పదేండ్లలో చేయని అభివృద్ధి ఈ రెండు సంవత్సరాల్లోనే చేసి చూపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, మురళీధర్‌రెడ్డి, రంగారెడ్డి, పోటీచేసే అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే మెగా మెయింటనెన్స్ డిపోను మానుకోటలోనే నిర్మించాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్9,ప్రభాతవార్త:**



భారతీయ రైల్వేశాఖ ద్వారా మంజూరైన రైల్వే మెగా మెయింటనెన్స్ డిపో నిర్మాణం మానుకోటలోనే నిర్మించాలని మెగా డిపో సాధన కమిటీ కన్వీనర్ డోలి సత్యనారాయణ కోరారు. మంగళవారం కమిటీ సభ్యులతో కలసి సికింద్రాబాద్ రైల్ నిలయంలో డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనువైన ప్రభుత్వ స్థలం ఉందని, గత 70ఏళ్లగా ఎటువంటి పరిశ్రమ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ రైల్వే మెగా ప్రాజెక్ట్ వస్తే ఈ ప్రాంత అభివృద్ధితో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని ఈ ప్రాంతంలోనే ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట మైన శ్రీనివాస్, పిల్లి సుధాకర్, పేరయ్య, శ్యామ్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల డ్యూటి వేయలేదని ఉపాధ్యాయుల ఆవేదన

**బయ్యారం,డిసెంబర్9,ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల డ్యూటి కేటాయింపుల్లో బయ్యారం మండలంలో వింత పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉపాధ్యాయులకు మూడు విడుతలుగా డ్యూటీలు వేయగా కొందరు ఉపాధ్యాయులు అనారోగ్యం కారణంగా డ్యూటీలు చేయమని చెప్పినా అధికారులకు డ్యూటీలు వేశారు. స్కూల్ అసిస్టెంట్‌లకు ఓపిఓల డ్యూటీ, ఎస్‌జిటిలకు పిఓ డ్యూటీ వేయడం గమనార్హం. క్యాడర్ చూడకుండా డ్యూటీలు వేశారని కొందరు.. మరికొందరు అసలు డ్యూటీలే వేయలేదని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. బయ్యారం జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు కొలిపాక శ్రీనివాస్ ఎన్నికల విధుల్లో పాల్గొనడానికి సిద్దంగా ఉన్నా అసలు డ్యూటీ వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మూడవ విడుతలోనైనా డ్యూటీ వేస్తారని చూసినా నిరాశే ఎదురైందని పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించాలని ఎంతో ఉత్సాహంతో ఎదురుచూసినా డ్యూటీ వేయకపోవడంతో ఉపాధ్యాయులు నిరుత్సాహపడ్డారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారంలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**-ఎంపిడిఓ దీపిక**

**బయ్యారం,డిసెంబర్9,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో రెండవ విడత నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్లో మంగళవారం ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ దీపిక మాట్లాడుతూ ఎన్నికలను పక డ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వహించాలన్నారు. అధికారులకు శిక్షణ కార్యక్రమం కొనసాగింపులో భాగంగా ఎన్నికలకు ముందురోజు తమ ఎన్నికల సామాగ్రిని క్షున్నంగా తనిఖీ చేసుకొని ఆ రోజు కేటాయించిన వాహనాల్లో తమ పోలింగ్ బూత్‌లకు చేరుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క ఓటర్‌కి పోలింగ్ స్లిప్పులతో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డుని తనిఖీ చేయాలని కోరారు. ఒంటిగంట సమయంలో క్యూలైనులో ఉన్నటువంటి వాళ్లందరికి కూడా టోకెన్‌లను ఇచ్చి ఓటు వేసేలా చూడాలని తెలిపారు. ఎన్నికల్లో ముఖ్యంగా పీవో డిక్లరేషన్, పీఓ డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్ అకౌంట్, సందర్శన పత్రం వంటివి పూరించాలని తెలిపారు. ఎన్నికల ఫారాలను సీల్డ్ కవర్లు, సీల్ వేయని కవర్లను ఎలా పూరించాలో తెలిపారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**గార్ల,డిసెంబర్9,ప్రభాతవార్త:**



యుపిఏ మాజీ చైర్మన్ సోనియాగాంధీ జన్మదిన వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డిలు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఆరు దశాబ్దాల కల నెరవేర్చిన ధీరవనిత సోనియాగాంధీ అని, బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఈ వేడుకల్లో కృష్ణాగౌడ్, శంషాద్‌బేగం, నాగేశ్వరరావు, నర్సయ్య, హతీరాంనాయక్, యాకుబ్‌పాషా, రాము, మోయిన్‌ఖాన్, వీరన్న, కుమార్‌గౌడ్, వెంకన్న, సర్వేష్‌నాయక్, బాబు, శ్రీనివాస్‌గౌడ్, సాయన్న, బాబు, సతీష్, స్వామి, వెంకటేశ్వర్లు, భాస్కర్, మోహరాజ్, యాకుబ్‌పాషా, సంపత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ అధికారులకు శిక్షణ

**చిన్నగూడూరు,డిసెంబర్9,ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా చిన్నగూడూరు మండలానికి కేటాయించిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మంగళవారం మండలంలోని మంచ్యతండాలోని రైతువేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తహశీల్దారు సంతోష్‌కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుజాత, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గీసుగొండ లోని మరియపురం ప్రచారంలో పాల్గొన్న ఎం ఎల్ ఎ ప్రకాష్ రెడ్డి.

*గీసుగొండ డిసెంబర్ 9 ప్రభాతవార్త.*

గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా గీసుగొండ మండలంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ,బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అర్పిత తిరుమల్ రెడ్డి నీ గెలిపించాలని అలాగే వార్డు సభ్యులుగా కొడగాని శిరీష, తుమ్మ జాన్, భాస్కర్, అడ్డాల దశరథ్, బిట్ల శివప్రసాద్



లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికార పార్టీ అభ్యర్థిని సర్పంచిగా గెలిపించినచో గ్రామ అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యేగా నా యొక్క నిధులను కూడా మీ గ్రామానికి కేటాయించి మీ గ్రామ ప్రజలు కోరిన విధంగా గ్రామంలో సిసి రోడ్లు, సైడు కాలువలు, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల పంపిణీ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని ఇవే కాకుండా స్మశాన వాటికకు సీసీ రోడ్డు,నీటి సదుపాయం,లైటింగ్ వీధి దీపాల పునరుద్ధరణ, మహిళా సాధికారికం,ఓపెన్ జిమ్ క్రీడల ప్రోత్సాహము వంటి అభివృద్ధి కార్యక్రమాలకు అర్పిత నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.మీ యొక్క గ్రామపంచాయతీని మరల ఉత్తమ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే వాగ్దానం చేశారు. మరియపురం సర్పంచ్ అభ్యర్థి అర్పిత రెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీతో నా గ్రామ అభివృద్ధికి నాకు నేను అంకితం చేసుకుంటానని నా గ్రామ ప్రజల సేవే నా భాగ్యము అని భావిస్తానని ఎల్లవేళలా మరియాపురం గ్రామ పేరును ఇనుమడింప చేస్తానని సర్పంచి అభ్యర్థిగా వాగ్దానము చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి రావుల శ్రీనివాసరెడ్డి, సహాయ ఇంచార్జ్ యాదాల సంపత్,గ్రామ ఎన్నికల ఇన్చార్జి పోలేపాక సుమన్, మాజీ ఎంపీటీసీ గొర్రెకుంట, మరియపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి కుటుంబానికి రూ.3 లక్షల గృహసహాయం.

### అల్లం బాలకిషోర్ రెడ్డి.

*గీసుకొండ డిసెంబర్ 9 ప్రభాతవార్త.*

గీసుగొండ మండల ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న అల్లం బాలకిషోర్ రెడ్డి మరో మహత్తర సేవా కార్యక్రమాన్ని ప్రకటించారు. మండలంలోని ఇల్లు లేని పేద కుటుంబాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, వారి కష్టాలు మనసుకు బాధ కలిగించినట్లుగా వెల్లడించారు. "వర్షం పడితే కాగితపు పైకప్పు కింద వణికే కుటుంబాలు..



వారి బాధ నాకు నిద్ర పట్టనివ్వలేదు. వారికి గౌరవంగా జీవించే ఒ ఇంటిని అందించటం నా మొదటి కర్తవ్యం" అని బాలకిషోర్ రెడ్డి తెలిపారు... "బాగా వేదన చెందగా" వెలిబుచ్చారు. అల్లం బాలకిషోర్ రెడ్డి "చారిటబుల్ ట్రస్ట్" ద్వారా గీసుకొండ మండల పరిధిలోని ప్రతి ఇల్లు లేని కుటుంబానికి రూ.3 లక్షల గృహనిర్మాణ సహాయం దశలవారీగా అందజేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం ప్రత్యేక బృందం గ్రామాల వారీగా ఇంటింటికీ వెళ్లి, పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించనుంది. అభివృద్ధి పనులు మాత్రమే కాదు, మానవీయతే తన సేవా కార్యక్రమాల పునాది అని బాలకిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. "పదవులు కాదు.. ప్రజల నమ్మకమే నాకు బలం. గీసుకొండలో ఎవరూ ఇల్లు లేకుండా ఉండకూడదు," అని ఆయన అన్నారు. అల్లం బాలకిషోర్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రాంతీయులు అభినందిస్తూ"ఇది మాట కాదు.. నిజమైన సేవ" అని ప్రశంసిస్తున్నారు.

## గంగాదేవి పల్లి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బపరిచిన అభ్యర్థి" కూసం స్వరూప "ను గెలిపించండి ప్రకాశ్ రెడ్డి.

*గీసుగొండ ప్రభాతవార్త.*

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కూసం స్వరూప రమేష్ ను గెలిపించాలని పరకాల శాసనసభ్యులు రేవూరు ప్రకాశ్ రెడ్డి అన్నారు. గంగాదేవి పల్లి గ్రామానికి గత 30 సంవత్సరాల నుండి కూసం వంశస్థులు చేసిన సేవ అమోఘమని గ్రామ ప్రజలు మరువలేనిదని వారు చేసినటువంటి సేవ అంతర్జాతీయ ఖ్యాతి గడించిందని వారు అహర్నిశలు గంగదేవి పల్లె అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని మునుముందు కూసం స్వరూప కూడా అలానే చేస్తుందని గ్రామ ఖ్యాతిని



పెంపొందిస్తుందని గ్రామ ప్రజల అభ్యున్నతికి పాటుపడుతుందని కాబట్టి స్వరూప ను సర్పంచిగా గెలిపించుకోవని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే అధికారంలో ఉంది కాబట్టి ప్రభుత్వం ,ఎమ్మెల్యే మీ గ్రామం పై ప్రత్యేక శ్రద్ధను తీసుకొని ప్రత్యేక అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు .గంగాదేవి పల్లి గ్రామానికి కూసం రాజమౌళి గారు దీర్ఘకాలికంగా అన గ్రామ అభివృద్ధికి తోడ్పడి గ్రామాన్ని జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపును పొందే విధంగా చేశారు . ఆ పేరును అలానే కాపాడడానికి స్వరూప కూడా పాటుపడుతుందని అన్నారు. కావున గ్రామ ప్రజలంతా ఆమెను గెలిపించాలని ప్రకాశ్ రెడ్డి కోరారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మీకు తెలిసినవే కాబట్టి ఇకనైనా ఒక మంచి అభివృద్ధి ప్రధాతను ఎన్నుకోవాలని గ్రామ ప్రజలను కోరుతున్నాను సర్పంచ్ అభ్యర్థి కూసం స్వరూప మాట్లాడుతూ నేను నా గ్రామములో లేనటువంటి దేవాలయమును నిర్మిస్తానని డ్రైనేజీలను ప్రత్యేక విధానములో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేస్తున్నాను .కావున దయచేసి నా గ్రామ ప్రజలందరూ నన్ను గ్రామ ప్రథమ పౌరురాలుగా ఆశీర్వదించాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి, గ్రామ పార్టీ అధ్యక్షుడు , మండల మాజీ ఎంపీపీ సౌజన్య ఇతర పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## టీబీ నియంత్రణ కార్యక్రమం

*బచ్చన్నపేట, డిసెంబరు 9 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట పిహెచ్‌సి టిబి నియంత్రణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మొబైల్ ఎక్స్రే మిషిన్ తీసుకరాగా, కార్యక్రమాన్ని డాక్టర్



మల్లికార్జున్ రావు ప్రారంభించారు. ఇందులో భాగంగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ అశోక్ కుమార్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కమల్ హాసన్, ఎంసిహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ శ్రీ తేజ, మండల వైద్యాధికారి డాక్టర్ సృజన, డాక్టర్ ప్రసన్న కృష్ణ, సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం హాస్పిటల్లో జరిగే నేషనల్ హెల్త్ ప్రోగ్రాం గురించి చర్చించారు. కాగా, ఈరోజు 85 ఎక్స్ రేలు తీయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ రామానుజ చారి, అన్నాంబిక, అరుణ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

*నర్మెట, డిసెంబరు 9 ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న మండల పరిషత్ కార్యాలయంలో బ్యాలెట్ ఫామ్ 14ను తీసుకొని




పూరించి ఇచ్చినచో పోస్టల్ బ్యాలెట్ అందజేయబడుతుందన్నారు. తహసిల్దార్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, ఓటర్ ఐడి ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ ఫామ్-14 ఈ మూడింటిని వెంట తీసుకువెళ్లాలని ఎంపీడీవో సూచించారు.

# తొర్రూరు వార్త

## రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్

*తరిగొప్పుల, డిసెంబరు 9 ప్రభాతవార్త :*

రోజురోజుకు పెరుగుతున్న జనాభా, వాహన రవాణాతో తరిగొప్పుల మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తా రోడ్డు సరిపోక నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు వాహనదారులు రోడ్డుపైనే



వాహనాలు పార్కింగ్ చేయడంతో అటు పాదచారులకు, బస్సులకు, కార్ల రవాణాకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. హన్మకొండ, హుస్నాబాద్, జనగామ, చేర్యాల ఏర్పడుతున్నాయి. పట్టణాలకు తరిగొప్పుల మండలకేంద్రం మీదుగా రవాణా సౌకర్యం సులభంగా ఉండడంతో వాహన రాకపోకలు రద్దీగా జరుగుతుంటాయి. దీనితో వివిధ గ్రామాల నుండి అవసరాల నిమిత్తం వచ్చే వాహనదారులకు, ప్రజలకు తిప్పలు తప్పడంలేదు. రోడ్డు రవాణాసంబంధిత అధికారులు సమస్య దృష్టిలో పెట్టుకొని శాశ్వత పరిష్కారం చూపాలని మండలప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించండి

*బచ్చన్నపేట, డిసెంబరు 9 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి ప్రజలను కోరారు. మంగళవారం వివేకానంద నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోడుగు రేణుక కమలకర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారపార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ప్రజాప్రభుత్వం రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందన్నారు. అభివృద్ధికాంక్షించే ప్రజలు సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గొడుగు రేణుక కమలకర్‌ను గెలిపించి మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేద్దామని కోరారు.



## గూడూరులో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

*గూడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

మండలంలో ఈనెల 11న పంచాయతి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో మంగళవారం గూడూరులో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా గ్రామాల్లో ప్రతి ఒక్కరు



సహకరించాలని, ఎన్నికల నిబంధనలను ఎవరు కూడా ఉల్లంఘించవద్దని, ప్రతి ఓటరు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలనే సందేశంతో పోలీసులు ఈ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. మండలంలో పోలీసులు గుర్తించిన సమస్యాత్మక గ్రామాల్లో గూడూరు కూడా ఒకటి కావడంతో గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని పోలీసు బలగాలతో పట్టణంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో సాయుధ కవాతు నిర్వహించారు. డిజె సౌండ్, పోలీసు వాహనాల సైరనింగ్‌ల మధ్య పోలీసుల ఫ్లాగ్‌మార్చ్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం, గూడూరు ఎస్ఐలు రాజ్‌కుమార్, రవికుమార్, రాజమౌళి, ఎఎస్ఐ బిచ్చానాయక్, హెచ్‌సిలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చివరిరోజు ప్రచార హోరు

### ముగిసిన తొలివిడత ప్రచారం

*గూడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

జిల్లాలో మొదటి విడతలో పంచాయతి ఎన్నికలు జరుగుతున్న గూడూరు మండలంలో మంగళవారం అభ్యర్థుల ప్రచారం హోరాహోరీగా కొనసాగింది. మండలంలో మంగళవారం నాటితో పంచాయతి ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. వారం రోజుల పాటు గూడూరుతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మారుమోగిన మైకుల మోతకు బ్రేక్ పడింది. ఆరోజు సాయంత్రం 5 గంటల వరకే ఎన్నికల ప్రచారానికి గడువు ఉండగా ఆరోజంతా అభ్యర్థులు ముమ్మరంగా ఇంటింటికి తిరిగి ప్రచారం కొనసాగించారు.



కాంగ్రెస్‌పార్టీ బలపరచిన అభ్యర్థుల గెలుపును కోరుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌లు పలు గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పరస్పర మద్దతుతో ఎన్నికల బరిలో నిలిచిన తమ అభ్యర్థుల గెలుపు కోసం పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, మాజీ జెడ్పీటీసి నాయిని ధర్మారెడ్డిలు కూడా చివరిరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొని తమ గళం వినిపించారు. గూడూరులో చివరిరోజు జరిగిన అభ్యర్థుల ప్రచారం ఎన్నికల వేడిని రగిలించింది. ఇక్కడ నూనావత్ అనితరమేష్‌నాయక్, వాంకుడోతు సునితకొమ్మాలునాయక్‌ల మధ్య ముఖాముఖిగా హోరాహోరీ పోరు నేపథ్యంలో పోటాపోటీ ప్రచారం కొనసాగుతుండగా మంగళవారం ఇరు వర్గాల ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీ స్వల్ప ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. ఈ రెండు వర్గాల వారికి ర్యాలీ కొరకు అధికారులు వేరువేరు సమయాలు కేటాయించినప్పటికీ సమయపాలనలో చోటు చేసుకున్న జాప్యం ఈ వివాదానికి దారితీసింది. ఎట్టకేలకు పోలీసుల జోక్యంతో ప్రచారఘట్టం సుఖాంతమైంది. ఇక రహస్య ప్రచారానికి అభ్యర్థులు వారి అనుచరగణం సిద్దమవుతున్నారు. కాగా ఈనెల 11న మండలంలోని 40 సర్పంచ్ స్థానాలకు, 318 వార్డు స్థానాలకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ సిబ్బందికి ఈనెల 10న మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో పోలింగ్ సామాగ్రి అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పోలింగ్ సామాగ్రిని పరిశీలించిన ఆర్డీఓ

*గూడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

మండలంలో ఈనెల 11న జరగనున్న పంచాయతి ఎన్నికల పోలింగ్ నిర్వహణ పనులను, ఏర్పాట్లను మహబూబాబాద్ ఆర్డీఓ, జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి కృష్ణవేణి మంగళవారం పరిశీలించారు. ఈమేరకు స్థానిక



మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు తరలించాల్సిన స్టేషనరి, బ్యాలట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, గన్నీ బ్యాగ్స్‌తో పాటు ఇతర ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. పంచాయతి ఎన్నికల పోలింగ్ కొరకు మండలంలో 350 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ద్వారా చేరవేయాల్సిన సామాగ్రిని లెక్క సరిచూసుకున్నారు. ఈమేరకు తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ, సూపరిండెంట్ పృథ్వీరాజ్ తదితర అధికారులతో ఆర్డీఓ సమీక్ష నిర్వహించారు.

## అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :*

సమాజాన్ని క్యాన్సర్‌లాగా పట్టిపీడిస్తున్న అవినీతికి వ్యతిరేకంగా అన్ని స్థాయిలలో ఉద్యమించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయపడినారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ అన్ని వ్యవస్థలలో అవినీతి పెచ్చురిల్లి పోవడం వలన సామాన్య ప్రజలు బాధితులుగా మారిపోతున్నారని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, సివిల్ సప్లై, మున్సిపల్ శాఖలలో అవినీతి తాండవిస్తుంది. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల నుండి విద్యార్థులకు కావలసిన కుల ధ్రువీకరణ పత్రాల వరకు గృహ నిర్మాణ అనుమతులు వరకు అధికారులు, ఉద్యోగులు అవినీతికి తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2020లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 7అవినీతి కేసులు నమోదు అయితే 2025 నాటికి ఆ సంఖ్య 19కి పెరగటం అంటే అవినీతి ఏ స్థాయిలో పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చన్నారు. అవినీతికి వ్యతిరేకంగా యాంటీ కరప్షన్ ఆర్గనైజేషన్ ని త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తండు నాగయ్య మాట్లాడుతూ ట్రాన్స్పరెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రకారంగా 180 దేశాలలో 38 పాయింట్స్‌తో భారతదేశం అవినీతిలో 96వ స్థానంలో ఉంది కాబట్టి అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చినప్పుడే ప్రభుత్వాలు అవినీతి నిర్మూలనకు బలమైన చట్టాలు చేసి అమలుపరుస్తుందని అభిప్రాయబడినారు. పాలనాపరమైన అవినీతి, నాయకులు, ప్రభుత్వాలు, అధికారులు అవినీతి వలన సామాన్య ప్రజలు సమిధలుగా మారిపోతున్నారని వాపోయారు.







## మూడు పంచాయితీలు ఏకగ్రీవం

*గంగారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

గంగారం మండలంలోని 12 గ్రామపంచాయతీలలో ఉండగా మూడు







గ్రామపంచాయతీల ఎన్నిక ఏకగ్రీవం అయింది. మండలంలోని జంగాలపల్లి కాంగ్రెస్ సర్పంచిగా బానోత్ తారా శ్రీను, మడగూడ కాంగ్రెస్ సర్పంచిగా ఈసం సురేష్ ను కొడిశలమిట్ట సర్పంచిగా బచ్చల లక్ష్మణరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా తొమ్మిది గ్రామపంచాయతీలకు మూడో విడత ఈనెల 17న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల సందర్భంగా అధికారులు ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

*గూడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

గ్రామాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. పంచాయతి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పర్యటనలో భాగంగా ఆయన



గూడూరు, గోవిందాపురం, అప్పరాజుపల్లి, జగన్నాయకులగూడెం, కొల్లాపురం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిశాతం నిలబెట్టుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గ్రామీణ ప్రాంతాలను మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి కాంగ్రెస్‌పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. గూడూరు ప్రాంతాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. చెరువుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులతో పాటు అభ్యర్థులు సునితకొమ్మాలునాయక్, మూడు విజయ, బాలాజి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో నోబుల్ ప్రైజ్ డే ఉత్సవాలు

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :*

"కాకతీయ విశ్వవిద్యాలయంలో నోబెల్ ప్రైజ్ డే" ఉత్సవాల సందర్భంగా వివిధ విభాగాలలో పోస్టర్ ప్రెజెంటేషన్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు, వివిధ విభాగాలలో జరిగిన ఈ కార్యక్రమాని క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి పర్యవేక్షించారు. రేపు కుడా వివిధ విభాగాలలో నిష్ణాతుల తో ఉపన్యాస కార్యక్రమం నిర్వహిస్తునట్టు, ఉదయం విజేతలకు బహుమతుల ప్రధానం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో ఉనట్టు ఆచార్య ఇస్తారి తెలిపారు.



## ఈనెల 15న ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడిస్తాం

**చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణలో వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ వెల్లడి**

డిసెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం



జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జిల్లాలోని బీసీలకు పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడి వాల్ పోస్టర్ ను బీసీ జేఏసీ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ మొన్న గాంధీభవనంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో గానీ, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్ లలో జరిగిన బహిరంగ సభలో గానీ సీఎం రేవంత్ రెడ్డి గానీ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ఆ మాటే మాట్లాడడం లేదని, బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడారని ఆయన మండిపడ్డారు.బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని, వారి అబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17 శాతం కు తగ్గించడం వలన కేవలం 2300 సర్పంచ్ సీట్లు బీసీలకు వచ్చినవి.. ఇలా బీసీలను మోసం చేశారని, రాజకీయ పార్టీలు బీసీలకు చేసిన మోసానికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలోని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఈనెల 15వ, తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి జిల్లా నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని, 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు దొడ్డపల్లి రఘుపతి, డా. చిర్ర రాజు, బోనగాని యాదగిరి గౌడ్, తమ్మేల శోభరాణి, తెల్ల సుగుణ, కిషోర్ భీమగాని యాదగిరి, బక్కి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో



కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. కలెక్టరేట్ ను సందర్శించే ప్రజలకు, అధికారులకు ఈ విగ్రహం ప్రేరణగా నిలుస్తోంది. తెలంగాణ గౌరవం, సాంప్రదాయాలు, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిటిఒ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ లో హృదయ కిడ్నీ శస్త్ర చికిత్స విజయవంతం

ప్రభాతవార్త సుబేదారి

:హృదయ-కిడ్నీ సమస్యలతో వచ్చిన 51 ఏళ్ల రోగిపై విజయవంతమైన అత్యాధునిక చికిత్స/తీవ్ర ఛాతినొప్పి మరియు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది లక్షణాలతో 10 రోజులుగా బాధపడుతున్న 51 ఏళ్ల అక్కరవు రెనుకను కుటుంబ సభ్యులు అత్యవసరంగా వరంగల్ మెడికవర్ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. ఆసుపత్రిలో చేసిన ప్రారంభ పరీక్షల్లోనే హృదయం మరియు మూత్రపిండాలకు సంబంధించిన తీవ్రమైన సంక్లిష్టతలు బయటపడ్డాయి.రోగిని పరిశీలించిన డా. శ్రవణ్ కుమార్ రాంపెల్లి, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, వివరించగా!!రోగికి అన్‌స్టేబుల్ యాంజైనా, అలాగే ఎడమ రెనల్ ఆర్టరీలో ప్రమాదకరమైన నిలిచిపోయే స్థాయి బ్లాకేజ్ ఉన్నట్లు నిర్ధారించారు. దీనితో పాటు ఉన్న కిడ్నీ సమస్యలు పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయి.ఈ సందర్భంలో కార్డియాలజీ-నెఫ్రాలజీ విభాగాల



మధ్య సమన్వయం ఎంతో కీలకమైంది. డా. జె. శ్రావణ్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, చికిత్సలో భాగస్వామ్యమై రోగి స్థితిని స్థిరం చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు.ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ బృందం చేపట్టిన అత్యాధునిక ప్రక్రియలో, రెనల్ ఆర్టరీలోని అడ్డంకిని తొలగించి రక్తప్రసరణను పునరుద్ధరించడం విజయవంతంగా పూర్తైంది. ఈ విధానంతో రోగి పరిస్థితి వేగంగా మెరుగుపడింది.చికిత్స అనంతరం రోగి ఆరోగ్యం స్థిరపడడంతో ఆమెను డిశ్చార్జ్ చేశారు. కుటుంబ సభ్యులు మెడికవర్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కాజీపేట్ డిసెంబర్9(ప్రభాతవార్త



)తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవ పోరాటం రాష్ట్రం కోసం ఎంతోమంది వీరుల బలిదానం గుర్తించి స్వరాష్ట్ర పాలన అందించిన తల్లి సోనియా గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు,తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి, డిసిసి,ప్రెసిడెంట్,ఇనగాల.వెంకట్రామిరెడ్డి, మాజీ,మేయర్,ఎర్రబెల్లి స్వర్ణ కాంగ్రెస్ పార్టీ,మాజీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు, ఎం.వి.నమతా రాజ్,ముఖ్య కార్యకర్తలతో కలిసిపాలాభిషేకం,కేక్ కటింగ్ చేశారు.

## కాంగ్రెస్ భవన్లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

డిసెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ డీసీసీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు, పార్లమెంట్ సభ్యురాలు సోనియా గాంధీ గారి 79 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. మొదట కేక్ కట్ చేసి హనుమకొండ జిల్లా ,వరంగల్ జిల్లా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీ రాభిషేకం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని మీడియాతో మాట్లాడుతూ, సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నామని వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షి స్తు ,హనుమకొండ,వరంగల్ జిల్లా ప్రజల మరియు పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాంటి



కుటుంబంలో నుంచి వచ్చిన సోనియా గాంధీ ని బీజేపీ నాయకులు ఎన్నో సార్లు అపనిందలు, అవమానాలు చేసిన నిలదొక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లు బొద్దిరెడ్డి ప్రభాకర్, ఈ.వి. శ్రీనివాస్ రావు, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మరియు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు,అభిమానులు పాల్గొన్నారు

## ముదిరాజ్ బిడ్డలను గెలిపించుకుందాం జై ముదిరాజ్

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 9



తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు, శ్రీ పొన్నం మొగిలి ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో ఈరోజు రాయపర్తి మండలంలోని గట్టికల్లు, బురాన్ పల్లి, గ్రామాలలో, ముదిరాజు బిడ్డలు, సోదరీమణులు, షేవ్వ హేమలత కాశీనాథ్ ముదిరాజ్, జంగిలి, మాధవి నరేష్ ముదిరాజ్, గార్లు సర్పంచులకు పోటీ చేసిన సందర్భంగా వారి వారి గ్రామాలకు వెళ్లి, కుల బంధువులను ఏకం చేసి ముదిరాజు బిడ్డలను అధిక మెజార్టీతో గెలిపించి రాజకీయ పార్టీలకు కనువిప్పు కల్పించాలని, కోరుచూ ఇంటింటి ప్రచారం చేయడమైనది ఇట్టి కార్యక్రమంలో కుల బంధువులందరూ పాల్గొని ప్రచారం చేపట్టినైనది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా నాయకులు. శ్రీ పొన్నం మొగిలి ముదిరాజ్ గారు జిల్లా అధ్యక్షులు శ్రీ చొప్పరి సోమయ్య ముదిరాజ్ గారు చీఫ్ ప్రమోటర్ మత్స్యశాఖ శ్రీ శానబోయిన రాజకుమార్ ముదిరాజ్ గారుఎన్నారై సెల్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ బండారి శ్రీనివాస్ ముదిరాజు గాజిల్లా నాయకులు శ్రీ జెట్టబోయిన రాజు ముదిరాజు గారు ప్రధాన కార్యదర్శి సదానందం ముదిరాజ్దుగ్గొండి మండల నాయకులు మరియు కుల పెద్దలు సొసైటీ అధ్యక్షులు సంఘ సభ్యులు మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టిన నేల కోసం పోరాడిన యోధుడు కేసీఆర్

డిసెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:కేసీఆర్ దీక్షా దివస్ 11 రోజుల కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రోజున హనుమకొండ జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయం తో పాటు అంబేద్కర్ సర్కిల్, జయశంకర్ విగ్రహం ప్రాంతాల్లో విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట అంబేద్కర్ సర్కిల్లోని భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ లు దేశపతి శ్రీనివాస్, సిరికొండ మధుసూదనా చారి, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. . శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ, తమ్ముడు వినయ్ భాస్కర్ వినూత్న కార్యక్రమాలు చేపడతాడు. ఉద్యమ నాయకుడు తమ్ముడు వినయ్ భాస్కర్.కేసీఆర్ 2001న ఒక మాట అన్నారు. ఒక్క రక్త బొట్టు కారకుండా రాష్ట్రాన్ని సాధిస్తామని అన్నారు. అన్నట్టుగానే సాధించారు.నాడు జై తెలంగాణ అనడం కూడా నేరంగా ఉన్న రోజులు, తెలంగాణ కోసం నిబద్ధతతో కొట్లాడిన నాయకుడు కేసీఆర్. తెలంగాణ సాధన కోసం ప్రపంచంలో ఏ నాయకుడు చేయని విధంగా



కేసీఆర్ పోరాడారు. భావ వ్యాప్తి, ఉద్యమ వ్యాప్తి, పదవుల త్యాగం, రాజీనామా, ప్రజలను చైతన్యం చేయడం, సభలు నిర్వహించడం వంటి గొప్ప ఉద్యమ నిర్మాణాన్ని కేసీఆర్ గారు చేశారు. 25 లక్షల మందితో దేశంలో, ప్రపంచంలోనే గొప్ప సభను వరంగల్ వేదికగా కేసీఆర్ జరిపారు. కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు ఇమ్మడి లోహిత రాజు, సోదా కిరణ్, సంకు నర్సింగ రావు, చెన్నం మధు, బొంగు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు విజయ్ భాస్కర్, జోరిక రమేష్, కుసుమ లక్ష్మీ నారాయణ, ఉడతల సారంగపాణి, బాబు రావు, వేణు సీనియర్ నాయకులు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, మసూద్, నార్లగిరి రమేష్, కమురున్నీసా, లలిత, సిరాజుద్దీన్, నయీమొద్దీన్, నరెడ్ల శ్రీధర్, రఘు పాల్గొన్నారు.

## కాజీపేట్ లో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**కాజీపేట్ డిసెంబర్9(ప్రభాతవార్త)**

తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేని నాయకురాలు సోనియా గాంధీ అని సుదీర్ఘకాలం తెలంగాణ ఉద్యమానికి న్యాయం చేయాలనే ఆకాంక్షతో ఆమె తీసుకున్న నిర్ణయం తో ఫలితాలను ఇప్పుడు రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్నారని సోనియా గాంధీ ప్రస్తావన లేకుండా తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడలేమని అన్నారు. రాజకీయంగా ఎంత నష్టం జరిగినా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ఏకైక లక్ష్యంతో ఆమె తెలంగాణ ఏర్పాటుకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారనిఅన్నారు. ఈ, కార్యక్రమంలో62, 63, 47డివిజన్లకు, చెందిన, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్. ఎస్. యు. ఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్అభిమానులు, జక్కుల. రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్,



విజయశ్రీ రజాలి, 63వ డివిజన్ కార్పొరేటర్, 47 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గోల్కొండ. రాంబాబు, మెరుగు. రాజయ్య, ఆరూరి. సాంబయ్య, షేక్. అస్గర్, సీరిల్. లారెన్స్ , దొంగల. కుమార్, ఇప్ప. శ్రీకాంత్, ఎండి. షబ్బీర్, మన్సూర్తి. బొంద్యాలుయాదవ్, శివరాంయాదవ్, క్రాంతి భరత్, డి విజన్అధ్యక్షురాలు, నీలక్క, స్వరూప, బోనగిరి. అశోక్, బొంద , యాదగిరి, రవి, విజయ్, పెద్ద సంఖ్యలో పాల్గొని సోనియా గాంధీ జన్మదినాన్ని పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేసి సీట్లు పంచి ఘనంగా నిర్వహించారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య

**ప్రభాతవార్త సుబేదారి:**

ఢిల్లీలోని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు, పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకల్లో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య సోనియా గాంధీ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, యూపీ మాజీ




సీఎం అఖిలేష్ యాదవ్‌తో పాటు ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**ప్రభాతవార్త సుబేదారి:**

ఫ్యూచర్ సిటీ వేదికగా డిసెంబర్ 8, 9 తేదీల్లో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమానికి నిన్న రాత్రి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. వారితో పాటు సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె అల్లుడు డాక్టర్ గోదా విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరమైన వరంగల్ లో పెట్టుబడులకు అనువైన వేదిక అని ఎమ్మెల్యే నాయిని అన్నారు. వివిధ దేశాల నుంచి విచ్చేసిన విదేశీ పరిశ్రామిక మరియు పెట్టుబడిదారులను సమ్మిట్ వేదికగా కలిశారు. ఇండస్ట్రియల్ కారిడార్ గా నూతన



ఆవిష్కరణలకు వరంగల్ హనుమకొండ కాజీపేట నగరం అనువైన ప్రదేశం అని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2024 తెలంగాణ రైసింగ్ పేరుతో తెలంగాణ అభివృద్ధిని ఆకాంక్షించడం ఎంతో ఆనందదాయకమని గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.

## రాయపర్తి పట్టణంలో కాంగ్రెస్ ప్రచార సందడి.

**.రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 9**

స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాయపర్తి పట్టణం జనసంద్రమై మారింది. గ్రామాలు, వార్డులు, కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమిష్టిగా ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. పట్టణంలోని ప్రతి వీధి ప్రజలను పలకరిస్తూ, అభ్యర్థుల గెలుపు కోసం వారు చేస్తున్న ప్రచారం మంచి ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, గ్రామ పురోగతి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తీసుకొస్తోన్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పార్టీ అభ్యర్థులకు సమగ్ర మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. రాయపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంట వినోద గారి గెలుపు కోసం శ్రమిస్తున్న యశస్విని రెడ్డి , ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రజల్లో భారీ స్పందనను సంతరించుకున్నారు. మహిళా అభ్యర్థిగా కుంట వినోద గ్రామాభివృద్ధిపై స్పష్టమైన దృక్పథం కలిగి ఉన్నారని, ఆమె విజయం సాధిస్తే రాయపర్తి గ్రామంలో కొత్త మార్పులు, అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని శాసన సభ్యురాలు ప్రజలకు వివరించారు.. గ్రామంలో ఇంటింటా పర్యటించి, పెద్దలు-పిల్లలు అందరితో



మాట్లాడి, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కాంగ్రెస్ కృతనిశ్చయంతో పనిచేస్తుందని నేతలు హామీ ఇచ్చారు. పార్టీ అభ్యర్థి కుంట వినోదకు ప్రజలు భారీ మెజారిటీతో ఓటు వేసి విజయం సాధించేందుకు సహకరించాలని కోరారు.. ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని పెంచారు

## పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ ఫలాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచి, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసి నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో భారీ రోడ్ షో నిర్వహించారు. నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ గెలుపుకి ప్రజలు సహకరించి ఆయన సేవ గుణాన్ని గుర్తించిన వారు ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. నార్కెట్పల్లి మండలంలో దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ప్రతి ఒక్కరికి నోట్లో నాలుకలా మెలిగే వ్యక్తి అని, ఇది ప్రజలంతా ఎరిగిన సత్యమేనని ఆయన అన్నారు.

## అయ్యప్ప పడిపూజకు హాజరైన ఎమ్మెల్యే నాయిని

**డిసెంబర్ 9, ప్రభాతవార్త,**



హన్మకొండ టౌన్ :హనుమకొండ నయింనగర్‌లో ఇమ్మడి మనోహర్ స్వగృహంలో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణికంఠుడి అభిషేకాలను తిలకించిన ఎమ్మెల్యే కి పండితులు ఆశీర్వచనాలతో పాటు స్వామి వారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఆర్టిఏ సభ్యులు పల్లకొండ సతీష్, స్థానిక డివిజన్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, భద్రకాళి ఆలయ కమిటీ డైరెక్టర్ సతీష్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతోనే గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09**



రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాలలో కూడా అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మండలంలో అన్ని గ్రామాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపుకు, పట్టణ కేంద్రంలో నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జేరిపోతుల భరత్, వార్డు సభ్యులకు మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో మార్పు రావాలని, యువత రాజకీయాల్లో ముందుకు వచ్చి ప్రజాసేవకు పెద్దపీట వేయాలని ఆయన అన్నారు. ప్రజలు కూడా కొత్తవారికి అవకాశం ఇచ్చి అన్ని రంగాలలో అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మండలంలో అన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో కీలకమని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇప్పటికే పట్టణంలో 200 ఇందిరమ్మ ఇల్లు కేటాయించామని, పనిచేసే వ్యక్తినే గెలిపించాలని భరత్ కు అన్ని వర్గాల ప్రజల అండదండ ఉండాలని, పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంని విధ్వంసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం జరిగిన నష్టాన్ని పూడుస్తూ అభివృద్ధిని ఉరక లెక్కిస్తూ అన్ని రంగాలలో రాష్ట్ర అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తుందని అన్నారు. సర్పంచ్ అభ్యర్థి జెర్రిపోతుల భరత్ మాట్లాడుతూ సర్పంచ్ అంటే పదవి కాదు అది ఒక బాధ్యత అని, మన గ్రామం మీద ఉన్న తన బాధ్యతను గుర్తు చేస్తూ మన గ్రామంలో ఉన్న పద్నాలుగు వార్డుల సమస్యల గురించి మాట్లాడుతూ సీ.సీ రోడ్ల ,లైటింగ్ సమస్యలు , విద్యుత్ వైర్ల గురించి, చౌట బావిలో ఉన్న త్రాగునీటి సమస్య గురించి , జాల్లళ్లలో వర్షాలు వస్తే వచ్చే కాలువ గురించి ,డ్రైనేజీ వ్యవస్థ వాటి వాళ్ళ వచ్చే దోమల సమస్య ,గ్రామంలో ఉన్న చెత్తాచెదరాలు, దోమల సమస్య వల్ల వచ్చే జ్వరాల గురించి తన బాధ్యతను గుర్తు చేస్తు మాట్లాడారు. నార్కెట్పల్లికి కావాల్సిన సౌకర్యాలు, ఎమ్మెల్యే మంజూరు చేసిన 200ఇందిరమ్మ ఇళ్ల గురించి వివరించారు. అదేవిధంగా నార్కెట్పల్లి కి కావాల్సిన సౌకర్యాలను సమకురుస్తాము అని జిల్లా మంత్రి మాట ఇచ్చిన విషయం వ్యక్త పరిచారు. ప్రజల అందరి ముందు తనని ఎన్నుకుంటే ఈ సమస్యలకు పరిష్కారం తీసుకువస్తా అని వాగ్దానం చేసారు . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా నాయకులు బండ సాగర్ రెడ్డి, ఏనుగుల దొరి సర్పంచ్ అభ్యర్థి రేగట్టే రజిత వెంకట్ గోపాల్ రెడ్డి, వెల్లంల సర్పంచ్ అభ్యర్థి చిరుమర్తి ధర్మయ్య, చౌడంపల్లి సర్పంచ్ అభ్యర్థి దామెర సుధా నవీన్, కొండపాక గూడెం అభ్యర్థి తిరుగుడు నగేష్, చిన్న నారాయణపురం గ్రామ అభ్యర్థి మెరుగు అనిత సత్తయ్య, వార్డు సభ్యుల అభ్యర్థులు, మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, అభ్యర్థుల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 1064 టోల్ ఫ్రీ నెంబర్‌తో అవినీతికి అడ్డుకట్ట

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి అవినీతి నిరోధక దినోత్సవం ను పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్



పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు, ఆ హక్కును లంచం తో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ఆదరణను జీర్ణించుకోలేకనే ఆరోపణలు, విమర్శలు

యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, మంత్రి శ్రీధర్‌బాబుకు రోజు రోజుకు పెరుగుతున్న జనాధారణను జీర్ణించుకోలేకనే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అసత్యపు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ అన్నారు. మంగళవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ మంత్రిగా శ్రీధర్‌బాబు విఫలమయ్యారని అనడాన్ని తీవ్రంగా ఖండిరచారు. ఉద్యోగాల విషయంలో వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు. గత రెండేళ్లలో రాష్ట్రంలోని నిరుద్యోగుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత భర్తీ చేసిన ఉద్యోగాలు 61,379 అని, దానిలో 8,632 సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని, దీంతో కలిపి మొత్తం 70,011 ఉద్యోగం ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని, ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. మంథని నియోజకవర్గానికి జెఎన్‌టియు ఉద్యానవన యూనివర్సిటీని, ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీని తీసుకు వచ్చిన చరిత్ర మంత్రి శ్రీధర్‌బాబుదేనని అన్నారు. యుపిఎస్‌సి తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. వార్షిక జాబ్ క్యాలెండర్ కోసం ప్రయత్నం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీస్ మంత్రిగా లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చారని అన్నారు. ఎంఎస్ఎంఈ పాలసీ రూపకల్పన చేసిన చరిత్ర మంత్రి శ్రీధర్‌బాబుదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, మల్లారెడ్డి తిరుపతి రెడ్డి, అనుమ రాములు, మార్కరాజు, తడబోయిన సాగర్, ఐఎన్‌టియుసి నాయకులు దశరథం గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు సారయ్య నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మోతుకు అవినాష్, మీర్జా అప్సర్, యువజన కాంగ్రెస్ నాయకులు బాదే ధోని, పూజారి రాకేష్, ప్రశాంత్ గౌడ్, బాదే తేజ, బోర్లు సంపత్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆదేశాల మేరకు మంగళవారం జూలపల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి కోరెపు సంపత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి జూలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోషాలు, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి, సీనియర్ నాయకులు అమరగాని లింగయ్య గౌడ్, చిదురు శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ గంగిపెల్లి చుక్కయ్య, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు సిరికొండ కొమురయ్య, సోషల్ మీడియా మండల



అధ్యక్షులు కొప్పుల శ్రవణ్, అమరగాని సాయి గౌడ్, పల్నాటి రవి, ముమ్మడి రవి, నేరువాట్ల తేజు రాజు, నెరువట్ల దుర్గయ్య, మొగురం మల్లేశం, మల్లారపు మల్లేశం, ఇరుగురాళ్ల ప్రభాకర్, బద్రి పోరండ్ల పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియాకు చెందిన సివిల్ కాంట్రాక్టర్ రాయినేని రాజు ఇటీవల మృతి చెందాడు. మృతి చెందిన కాంట్రాక్టర్ కుటుంబానికి తోటి కాంట్రాక్టర్లు అండగా నిలిచారు. అందరూ కలిసి జమా చేసిన రూ.5లక్షలను మృతి చెందిన కాంట్రాక్టర్ రాయినేని రాజు కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు జి.మహేందర్ రెడ్డి, తన్నీరు రమేష్, బత్తిని శ్రీనివాస్, ఆంకాళ శ్రీనివాస్, శ్రీరాముల



సత్యనారాయణ, గురజాల మహేందర్, బత్తిని శరత్, గుంటి అశోక్, కూర శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

-జిల్లా ఎస్పి శబరీష్

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో స్థానిక ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎస్పి శబరీష్ తెలిపారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఉదయం నుండే పోలీసులు తమకు కేటాయించిన స్థానాల్లో చేరి ఓటర్లు ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకునేలా చూస్తారన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు నిషేదం అన్నారు. సెన్సిటివ్, పోలింగ్ స్టేషన్లలో అదనపు పికెటింగ్, వీడియో రికార్డింగ్, స్ట్రైకింగ్ ఫోర్సులు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను భద్రతా చర్యల నడుమ రిసివింగ్ సెంటర్లకు తరలిస్తారన్నారు. బ్యాలెట్ బాక్స్ రవాణాలో ఉండే ఏ టీమ్‌కైనా తమ స్థానాన్ని విడిచివెళ్లే అవకాశం లేదన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఉద్రిక్తత, గుంపులుగా ఉండడం, ఓటర్లపై ఒత్తిడి వంటి పరిస్థితులు ఏర్పడితే వెంటనే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం నిషేదం అన్నారు. ఎన్నికల బందోబస్తులో ఐదుగురు డిఎస్పిలు, 16మంది ఇన్‌స్పెక్టర్లు, 60మంది ఎస్సైలు, 1000మంది పోలీస్ సిబ్బంది విదులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కలెక్టరేట్‌లో తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్9, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహం ఎత్తు 10అడుగులు ఉండగా, బెస్‌మెంట్ 4 అడుగులు, పిఠం రెండు అడుగులు మొత్తం కలిపి 16అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్, ఆర్‌అండ్‌బి ఈఈ భీమ్లానాయక్, జిల్లా అధికారులు, పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం నగేష్‌కు గౌరవ డాక్టరేట్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సామాజిక సేవలో విశిష్ట కృషికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ దుర్గం నగేష్‌కు గౌరవ డాక్టరేట్ దక్కింది. సామాజిక సేవ రంగంలో చేస్తున్న వినూత్న సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు ఈ అవార్డు ప్రకటించింది.

## 61వ సారి రక్తదానం చేసిన యువకుడు

**-అభినందనల వెల్లువ**

గోదావరిఖని, ప్రభాతవార్త:

మానవతకు మారుమ్రోగే సేవగా 61వ సారి రక్తదానం చేసి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నాడు స్థానిక యువకుడు కొండపర్తి నరహరి. తరచూ రక్తదానంతో ప్రాణాలు కాపాడుతున్న అతడిని స్నేహితులు, పరిచయస్తులు అభినందించారు. రక్తదానం చేసిన వెంటనే అతని గృహంలోకి చేరుకుని పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం రక్తదానంతో ముందుండటం యువతకు ఆదర్శమని ప్రశంసించారు. సేవలో ఎప్పుడూ ముందుంటానని, అవసరమైనపుడు ఎవరికైనా రక్తం అందించడానికి సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపాడు. స్థానికులు కూడా ఈ సేవాభావాన్ని అభినందిస్తూ అతని సంకల్పాన్ని కొనియాడారు.

